ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




ఆదివారం 12 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 98 | Sunday 12 July 2026 | Vol.No 28 Issue No .98 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## నన్ను చంపాలనుకుంటే ఇరాన్ మటాష్

- వేయి క్షిపణులు ఇరాన్‌పై ఏకకాలంలో దాడి
- ఊహించని విధంగా ఇరాన్‌ను అంతం చేస్తాం
- సైన్యానికి ఆదేశాలు ఇచ్చి పెట్టాను
- సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ హెచ్చరికలు



వాషింగ్టన్,జూలై11 : అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరినప్పటికీ.. ఉద్రిక్తతలు ఏమాత్రం సమసిపోలేదు. రెండుదేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో వార్నింగ్ మిగతా2లో..

## సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

### విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం



హైదరాబాద్,జులై 1 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి మిగతా2లో..

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

- ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది
- ప్రవాస భారతీయలు కృషి ఇందుకు ప్రధాన కారణం
- న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ

ఆక్లాండ్,జులై 1 : భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది.



మిగతా2లో..

## కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

- మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు
- గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం
- గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక
- ప్రజలను తప్పదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు
- బిఆర్‌ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల
- జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు
- ఈటెల, బిఆర్‌ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,జులై11 : కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని



విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్‌ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్‌డిఎస్‌ఎ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్‌డిఎస్‌ను కలసి నీటిని



ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకున్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు మిగతా2లో..

## భారత్ లక్ష్యం యుద్ధం కాదు

- ప్రపంచ శాంతి, స్థిరత్వమే మా విధానం
- భద్రతకు ముప్ప వాటిల్లినందునే ఆపరేషన్ సిందూర్
- అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్‌ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టీకరణ



విశాఖపట్నం,జూలై11 : భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ మిగతా2లో..

## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

- హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ కారిడార్
- దేశంలో 7 బుల్లెట్ ట్రైన్లకు మూడు తెలంగాణకే
- దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునీకీకరణ
- ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తి
- వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర అంశంపై అశ్వినీ వైష్ణవ్

- ఎలక్ట్రానిక్స్, ఐటీ, చిప్ డిజైన్ రంగాల్లో ముందంజ
- సెమీ కండక్టర్ రంగంలో నైపుణ్యాలకు కొరత
- యువత ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

హైదరాబాద్,జులై 1 : తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణ



బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే మిగతా2లో..

## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

### హైదరాబాద్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్

### టీ-వర్క్స్‌లో హబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్,జులై 1 :సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన మిగతా2లో..

## కాలం తెచ్చిన కారుకు కాదు... కాంగ్రెస్ కరువు

- గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం
- కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు
- మీడియా సమావేశంలో మరోమారు కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,జులై11 : ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు నీళ్లు మిగతా2లో..



## పిల్లలే మన నిజమైన సంపద

- జనాభా నియంత్రణ కాదు..
- జనాభా సంరక్షణ నినాదం రావాలి
- దక్షిణాదిలో జనాభా తగ్గడం ఆందోళనకరం
- ప్రపంచ జనాభా దినోత్సవంలో చంద్రబాబు

విజయవాడ,జూలై11 : జనాభా నియంత్రణ కాదు.. జనాభా సంరక్షణ నినాదం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు జనాభా తగ్గాలని అందరం కోరుకున్నామని, ఇద్దరికంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చెప్పామని అన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారుతు న్నాయని తెలిపారు. పిల్లలే సంపద అనే మాటను నిజం చేస్తామన్నారు. విజయవాడలో



నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా తగ్గిపోతోంది. యువత ఆశలు, ఆకాంక్షలను సాకారం చేయాలి. ఆడపిల్లలు ఇప్పుడు ఇంటికి మిగతా2లో..

## షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం

- ఆరుగురుని దారుణంగా హత్య చేసిన సైకో
- ఫోక్సో కేసు పెట్టారని ముగ్గురి హత్య
- విచిత్రంగా భార్యా ఇద్దరు పిల్లల నరికివేత
- అనంతరం గ్రామం నుంచి పరార్
- నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు
- సైకోను పట్టుకోవాలంటూ గ్రామస్థుల ఆందోళన

మిగతా2లో..



రంగారెడ్డి,జూలై11 : రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. పోక్సో కేసులో జైలు నుంచి వచ్చిన ఓ కిరతాకుడు నరమేధం సృష్టించాడు. ఏకంగా ఆరుగురిని దారుణంగా నరికి చంపాడు. ఆరుగురు హత్యకు గురైన ఘటన కలకలం సృష్టించింది. షాబాద్ మండల కేంద్రంలోని

## ఫార్చ్యూన్ జాబితాలో నారా బ్రహ్మణి

- మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ 2026 అవార్డు అందచేత,
- అభినందనలు తెలిపిన చంద్రబాబు, నారా లోకేశ్



అమరావతి,జూలై11 : హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు దక్కింది. ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ 'ఫార్చ్యూన్ ఇండియా' ప్రకటించిన మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ - 2026 జాబితాలో ఆమె చోటు సంపాదించారు. భారతదేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తల జాబితాలో బ్రాహ్మణి నిలవడం విశేషం. దిల్లీలో జరిగిన ఫార్చ్యూన్ ఇండియా 'మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ 2026' సదస్సులో బ్రాహ్మణికి ఈ అవార్డును అందజేశారు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రస్థానంలో రైతుల పాత్ర ఎనలేనిదని, పాల ఉత్పత్తిలో నూతన సాంకేతికతను జోడిస్తూనే.. అన్నదాతల జీవనోపాధిని మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా బ్రాహ్మణి స్పష్టం చేశారు. ఈ అరుదైన గుర్తింపును హెరిటేజ్ ఫుడ్స్ కుటుంబానికి, రైతులకు, సంస్థ ఉద్యోగులకు అంకిత మిస్తున్నట్లు ప్రకటించారు. తన భార్య సాధించిన మిగతా2లో..

## వియత్నాంలో ఘోర ప్రమాదం

- పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి
- పలువురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స
- విహార యాత్రకు వెళ్లిన తెలుగువాలో పలువురు మృతి
- మృతుల్లో కడప, మచిలీపట్నంలకు చెందిన వారు
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ..హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు



హనోయ్,జులై 1 : వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా మిగతా2లో..

## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

## కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్లు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్పదని ఎన్డీఎస్ఏ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించగా, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14న తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్ధాల ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరేట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరేట్స్ ఏ-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరేట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరేట్స్ ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్సిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరేట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్‌ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమను అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సహా ప్రభుత్వ ప్రతినిధులు, లేబర్ పార్టీ నాయకులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-న్యూజిలాండ్ బంధాలకు అక్కడి అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఎన్ఆర్ఐల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

## పిల్లలే మన నిజమైన సంపద

భారం కాదు.. ఆస్తి. ఐటీ చదువుకోవాలని గతంలో ఆడపిల్లలను ప్రోత్సహించా. వరకట్నం కాదు.. ఆడపిల్లకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. పిల్లలు వద్దనుకునే దంపతులు పెరగడం దురదృష్టకరం అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏటా జనాభా తగ్గిపోతోంది. నగరాలు, అర్బన్ ప్రాంతాల్లో జనాభా బాగా తగ్గిపోతోంది. పిల్లల సంఖ్య తగ్గి.. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ఇంట్లో పెద్దలు లేకపోతే పిల్లల పెంపకంలో అనేక ఇబ్బందులు వస్తాయి. పిల్లలే మన రాష్ట్ర సంపద.. వారితోనే ఆర్థిక ప్రగతి. సరిపడా జనాభా లేకుంటే అనేక సమస్యలు వస్తాయని హెచ్చరించారు. పిల్లల్ని పెంచే బాధ్యతను తండ్రి కూడా తీసుకోవాలి. ఇంటిపని, వంటపని అనే తేడా లేదు. అన్నింట్లోనూ మగవాళ్లు సాయం చేయాలి. సంజీవని కింద డిజిటల్ ఆరోగ్య రికార్డులు తీసుకుంటున్నాం. మెంటల్ సిక్‌నెస్ అతిపెద్ద సమస్యగా తయారైంది. సోషల్ మీడియా వల్ల మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. విలువైన సమయం వృథా చేసుకుంటున్నారు. నేటి యువత యోగా, ధ్యానం అలవరచుకోవాలని సూచించారు. 60 ఏళ్ల దాటాక సమాజం కోసం పని చేయాలి. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలి. నైపుణ్యాలు పెంచుకోవాలి. నియంత్రణ లేకుంటే ఏ టెక్నాలజీ అయినా ప్రమాదమే. ప్రతి ఒక్కరూ జీవితాన్ని సరిగా ప్లాన్ చేసుకోవాలి. జనాభా తగ్గితే అనుకున్న లక్ష్యాలు సాధించలేం. 2040కి స్వర్ణాంధ్ర సాధించుకుంటే సత్తా మనకుందని చంద్రబాబు అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం 2026 చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విజయవాడలోని అంబేడ్కర్ కళావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి వైద్యులు, వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. నేడు ప్రపంచంలో ఎక్కడ చూసినా అత్యధిక ఆదాయం సంపాదించేవారు తెలుగువారేనని తెలిపారు. ఆరోజు ఐటీ గురించి మాట్లాడాను.. ఈరోజు ఏఐ గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. ఆనాడు తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించాలంటే చాలా ఆలోచన చేసే వారని పేర్కొన్నారు. ఆనాడు త్వరగా పెళ్లిళ్లు చేసి అత్తగారింటికి పంపిస్తే బాధ్యత అయిపోతుందని అనుకునేవారని సీఎం చంద్రబాబు చెప్పారు. అప్పుడు మగపిల్లలకు పోటీగా ఆడపిల్లలు ఎదగాలని బాగా చదివించాలని చెప్పానని గుర్తుచేశారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు కూడా ప్రవేశపెట్టామని తెలిపారు. అప్పుడు వరకట్నం ఉండేదని.. ఇప్పుడు ఎదురు కట్నం వచ్చిందని ప్రస్తావించారు. ఆడపిల్లలే ఎదురు కట్నం తీసుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నేడు భర్తల కన్నా భార్యల ఆదాయం ఎక్కువగా ఉందని వివరించారు. తనకన్న తన సతీమణి ఆదాయం, తన కొడుకు కంటే.. తన కోడలు ఆదాయమే ఇప్పుడు ఎక్కువగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కాలం తెచ్చిన కారుకు కాదు... కాంగ్రెస్ కరువు

లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చునని కేటీఆర్ వివరించారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది. 100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు. గోదావరిలో కళ్ల ముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుర్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుర్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుర్రతక్కువ వాడివో కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుర్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల మునిగే భద్రాచలాన్ని పట్టుకొని మేడిగడ్డ వల్ల మునిగిపోతుంది అంటున్న నీకు బుర్రలేదు.. అంటూ మండిపడ్డారు. రైతాంగం మొత్తం కన్నెపల్లి నుండి నీళ్లు ఇవ్వమంటే పట్టించుకోని వాడిని బుర్రతక్కువ వాడు అనాలా లుచ్చా అనాలా..? అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. గురువు కోసం నీళ్లు కిందకి వదులుతున్నావా..? అని రైతులు అడిగితే దానికి సమాధానం చెప్పే దమ్ము లేని దద్దమ్మ అనాలా, దరిద్రుడు అనాలా, ఏమనాలో చెప్పాలని కేటీఆర్ అడిగారు.

## నన్ను చంపాలనుకుంటే ఇరాన్ మటాష్

వారు తనను హత్య చేయాలని ప్రయత్నిస్తే.. క్షిపణుల వర్షం తప్పదని హెచ్చరించారు. డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. తనపై హత్యాయత్నం చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తే, ఆ దేశంపై క్షిపణుల వర్షం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. తాము ఇప్పటికే 1,000 క్షిపణులను సిద్ధం చేసి ఉంచామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వేల క్షిపణులతో భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. నన్ను హత్య చేయాలని ఇరాన్ ప్రయత్నిస్తే భారీ విధ్వంసం తప్పదు. 1,000 క్షిపణులు ఇప్పటికే లక్ష్యాలను గురిపెట్టి సిద్ధంగా ఉన్నాయి. అంతటితోనే ఆగదు. అవసరమైతే మరిన్ని దాడులు జరుగుతాయి. ఇప్పటికే ఈ విషయమై సైన్యానికి ఆదేశాలు అందాయి. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యం సిద్ధంగా ఉంది' అని ట్రంప్ హెచ్చరించారు. తనపై ఇరాన్ హత్యాయత్నం చేసే అవకాశం ఉందని గతంలో కూడా ట్రంప్ ఆరోపించారు. అలాంటి ప్రయత్నం జరిగితే అమెరికా ప్రతిస్పందన అత్యంత తీవ్రంగా ఉంటుందని, ఇరాన్ కీలక సైనిక స్థావరాలపై భారీ దాడులు జరుగుతాయని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే హోర్ముజ్ జలసంధి, అణు ఒప్పందం వంటి అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ హెచ్చరికలు పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం కనబడుతోంది. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను పూర్తిగా ధ్వంసం చేయడానికి తమ సైన్యం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అంతకుముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. తనను చంపడంలో ఆ దేశం సఫలమైతే.. తదుపరి ఏం చేయాలన్నదానిపై ఇప్పటికే సూచనలు జారీ చేశానన్నారు. 'ఏదైనా జరిగితే.. ఇంతకు ముందెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఇరాన్ పై బాంబుల వర్షం కురిపించాలని నేను సూచనలు జారీ చేశా. అయితే టెహ్రాన్ నన్ను చంపడంలో విఫలమవుతుందని ఆశిస్తున్నా అని పేర్కొన్నారు.

హర్మూజ్‌లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఇరాన్ దాడులు చేయడం.. ఆ వెంటనే ఆ దేశంపై అమెరికా క్షిపణుల వర్షం కురిపించడంతో మరోసారి పశ్చిమాసియాను యుద్ధమేఘాలు కమ్మేశాయి. ఈ క్రమంలోనే డీల్ ముగిసిందంటూ ట్రంప్ ప్రకటన చేశారు. దాంతో.. ఇప్పటికే అంగీకరించిన అంశాల్లో వేటినైనా ఉల్లంఘిస్తే ప్రతిచర్య తప్పదని ఇరాన్ హెచ్చరించింది. చర్చలను కొనసాగించాలని తాము కోరినట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కూడా ఖండించింది. తాము లొంగిపోవడంతోనే యుద్ధం ముగియదని ఇరాన్ పార్లమెంటర్ స్పీకర్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. యుద్ధాన్ని ముగించడం ప్రపంచ దేశాలకు ప్రాధాన్యాంశం. ఇరాన్ లొంగిపోవడంతో ఎప్పటికీ ఈ యుద్ధం ముగిసిపోదని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అమెరికన్లు ఎప్పుడైతే అవగాహన ఒప్పందాన్ని ఉల్లంఘిస్తారో.. అప్పుడు మమ్మల్ని మేము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉంటాం అని వెల్లడించారు. అలాగే యుద్ధానికి సిద్ధంగా ఉన్నవారే.. అమెరికాతో చర్చలు జరపగలరని వ్యాఖ్యానించారు.

## భారత్ లక్ష్యం యుద్ధం కాదు

ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునీకీకరిస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మారిటైమ్ విజన్-2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్‌బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారత్‌ను ప్రపంచ స్థాయి షిప్‌బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. భవిష్యత్తులో యుద్ధాలు కృత్రిమ మేధతో జరుగుతాయని, కానీ దేశం పట్ల ప్రేమ, సుశిక్షితులైన సైనికులు, సమర్థవంతమైన సైనిక సత్తా ఉంటే యుద్ధాలను గెలవవచ్చు అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత రక్షణ, ఏరోస్పేస్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ కొత్త శక్తికేంద్రంగా మారినట్లు ఆయన తెలిపారు. కొత్త టెక్నాలజీలు, సంప్రదాయ విధానాలు ఒకటికి ఒకటి వేరు కాదు అని, ఒకదానిపై ఒకటి ఆధారపడుతాయని, పోటీపడుతాయని, సంప్రదాయ ఎ÷-లాట్‌ఫామ్‌లు లేకుండా.. కొత్త టెక్నాలజీ అసంపూర్ణంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ యుద్ధనౌకలోని 75 శాతానికి పైగా భాగాలు స్వదేశీ సాంకేతికతతో రూపొందించబడ్డాయి. భారతదేశంలోనే వీటిని తయారు చేశారు.భారతదేశ రూపకల్పన సామర్థ్యం, తయారీ నైపుణ్యం, ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం, అలాగే దేశ రక్షణ రంగంలో పెరుగుతున్న స్వదేశీ శక్తికి ఇది సజీవ నిదర్శనమని మంత్రి రాజ్‌నాథ్ అన్నారు. మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని నిర్మించారు. బరాక్, బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలతో సముద్రం, గగనతలంలోని లక్ష్యాలను సమర్థవంతంగా ఛేదించే సామర్థ్యం ఈ యుద్ధనౌకకు ఉందని అధికారులు వెల్లడించారు.

## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు.ఇవి అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుందని అన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అశ్విని వైష్ణవ్ అన్నారు. వందేభారత్ రైళ్లు ప్రపంచస్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందించబడ్డాయని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇప్పటికే ఐదు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మరిన్ని సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 36,000 కి.మీ. కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించామని తెలిపారు. అలాగే 2,700 కి.మీ. డెడికేటెడ్ ÷-రెట్ కారిడార్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో 99.4శాతం విద్యుద్దీకరణ పూర్తయిందని, దీంతో డీజిల్‌పై ఆధారపడటం దాదాపు పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు. తెలంగాణకు ఇప్పటికే ఐదు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మరిన్ని సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు.

### - ఎలక్ట్రానిక్స్, ఐటీ, చిప్ డిజైన్ రంగాల్లో ముందంజ

ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమలో దాదాపు 10 లక్షల మంది నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరత ఉందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఎలక్ట్రానిక్స్, ఐటీ, చిప్ డిజైన్ రంగాల్లో ఇప్పటికే బలమైన పునాది ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఇండస్ట్రీ లీడర్ టౌన్ హాల్' సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, బుల్లెట్ ట్రైన్, రైల్వే ఆధునికీకరణ వంటి రంగాల్లో జరుగుతున్న మార్పులను వివరించారు. విద్యార్థులకు సెమీకండక్టర్ డిజైన్‌లో ప్రోత్సాహం అందించేందుకు సైనాప్సిస్, క్యాడెన్స్ వంటి అత్యాధునిక ఎఐ టూల్స్‌ను 315 విశ్వవిద్యాలయాలకు ఉచితంగా అందించినట్లు వెల్లడించారు. విద్యార్థులు స్వయంగా చిప్‌లను డిజైన్ చేసి, మొహాలీలోని సెమీకండక్టర్ ల్యాబ్‌లో వాటిని తయారు చేసి పరీక్షించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో చాలా కొద్ది విశ్వవిద్యాలయాలకే ఇలాంటి సదుపాయాలు ఉన్నాయని అన్నారు. దేశంలోని ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం రెండంకెల వృద్ధిరేటుతో దూసుకెళ్తోందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం ఈ పరిశ్రమ విలువ రూ.13 లక్షల కోట్లకు చేరుకుందని, త్వరలోనే రూ.20 లక్షల కోట్లకు పెరుగుతుందని చెప్పారు. ఈ రంగం ద్వారా ఇప్పటికే 25 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని వెల్లడించారు. ఈ మధ్య భారత్ నుంచి అత్యధికంగా ఎగుమతి అయ్యే వస్తువుల్లో మొబైల్ ఫోన్లు అగ్రస్థానంలో నిలిచాయని, ఒకప్పుడు పెట్రోలియం, జెమ్స్ అండ్ జ్యువెలరీ ఆధిపత్యం ఉన్నా ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ రంగం వాటిని అధిగమించిందని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం 104 ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలు పనిచేస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 4 భారీ ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లను మంజూరు చేసిందని చెప్పారు. హైదరాబాద్‌లో హార్డ్‌వేర్ ప్రోటోటైప్ డిజైన్, టెస్టింగ్, వ్యాలిడేషన్ కోసం కామన్ ఫెసిలిటీ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ముంబై-అహ్మదాబాద్ మధ్య వేగంగా నిర్మాణంలో ఉందని.. 2027లో తొలి దశ సేవలు ప్రారంభమవుతాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇదే అనుభవంతో దేశంలో మరో ఏడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లకు ఆమోదం లభించిందని తెలిపారు. దేశంలో ప్రస్తుతం అభివృద్ధి, పనితీరు ఆధారిత రాజకీయాలే నడుస్తున్నాయని అశ్విని వైష్ణవ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్‌తోనే బుల్లెట్ ట్రైన్లు, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఆధునిక రైల్వే వ్యవస్థ వంటి కీలక రంగాల్లో భారత్ ప్రపంచస్థాయికి చేరుకుంటోందని పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

## ఫార్చ్యూన్ జాబితాలో నారా బ్రహ్మణి

ఘనతపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఫార్చ్యూన్ ఇండియా ప్రకటించిన 100 మంది అత్యంత ప్రభావవంతమైన మహిళల జాబితాలో బ్రాహ్మణి నిలవడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. ఇలాగే ప్రతిభను చాటుతూ, నాయకత్వ లక్షణాలతో మరిన్ని అవరోధాలను అధిగమించాలని ఆకాంక్షించారు. 'ఫార్చ్యూన్ ఇండియా' విడుదల చేసిన 'మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్' జాబితాలో నారా బ్రాహ్మణికి చోటు దక్కడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. బ్రాహ్మణి ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో స్థానం సంపాదించడం ఎంతో అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. ఇది ఆమె నాయకత్వం, దూరదృష్టి, అంకితభావానికి దక్కిన అరుదైన గుర్తింపని కొనియాడారు. బ్రాహ్మణి సాధించిన ఈ ఘనత యువతులకు, ముఖ్యంగా తెలుగు అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్‌లో కూడా బ్రాహ్మణి మరిన్ని విజయాలు సాధిస్తూ, కొత్త మైలురాళ్లను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తన సందేశంలో తెలిపారు.

## షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం

దైవాలగూడలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ (28) అనే దుర్మార్గుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మీ, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపాడు. మొదట షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనరు బాలిక (17)ఇంట్లోకి ప్రవేశించి.. ఆమెను బలవంతంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి, నాయనమ్మ అడ్డు పడ్డారు. నిందితుడు వారిద్దరినీ కత్తితో పొడిచి చంపాడు. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి నేనే ఆరుగురిని చంపాను, నేను కూడా చనిపోతున్నానని చెప్పాడు. దీంతో అరుణ్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించారు. షాబాద్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలిని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి పరిశీలించారు. బాలికను వేధించాడని ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేసి రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. బెయిల్‌పై తిరిగొచ్చిన నిందితుడు.. అర్ధరాత్రి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితుడు రాజ్‌కుమార్.. ఏడేళ్ల క్రితం సరితను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అయినా భార్యను ఇద్దరు పిల్లలను కూడా చంపడం అతని సైకో మనస్తత్వానికి నిదర్శనంగా చూడాలి. ఆరుగురి హత్య కేసులో మృతుల బంధువుల ఆందోళనతో షాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలంటూ షాబాద్-కంది రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయకపోతే మరొకరి ప్రాణం తీస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడు రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఏడు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. నిందితుడు భార్య, పిల్లలను కూడా హత్య చేయడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేసిందని సీపీ తెలిపారు.

## వియత్నాంలో ఘోర ప్రమాదం

పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని, ఎలాంటి సహాయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. అయితే వారి పూర్తి వివరాలు, స్వస్థలాలు, కుటుంబ సభ్యుల సమాచారం సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత రాయబార కార్యాలయం కూడా వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. బోటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులా, సాంకేతిక లోపమా, లేక మరే ఇతర కారణమా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లోని బంధువులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్ లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది. ప్రమాదానికి గురైన పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం వియత్నాంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేసింది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 18 మంది మరణించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా ఈ విహారయాత్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కిషోర్ భార్య మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారుల సహాయక చర్యలు పూర్తిగా ముగిసిన అనంతరం ఈ వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది. వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగానే బోటు మునిగినట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## గందరగోళంగా సర్ ప్రక్రియ !

సర్ ప్రక్రియలో గందరగోళం కనిపిస్తోంది. బిఎల్‌వోలు ఎక్కడా సరిగా కనిపించడం లేదు. ముఖ్యంగా హైదరాబాద్ పట్టణంలో గేటెడ్ కమ్యూనిటీల్లో వారి ఆచూకీ లేదు. కనీసం సంప్రదించిన దాఖలాలు లేవు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సర్ తుది అంకానికి చేరుకుంది. అధికారికంగా 14వ తేదీ ఆఖరు గడువు అయినా ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్‌వోలకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. డిజిటలైజేషన్‌కు సమయం కావాల్సి ఉండడంతో అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకుంటున్నారు. మరోవైపు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నా ప్రజల్లో ఆశించిన స్పందన రావడం లేదని అధికారులు వాపోతుండగా ఆ ఫారాలను పూరించడం కష్టతరమని రాజకీయ పార్టీల ఏజెంట్లు వ్యాఖ్యానిస్తున్నారు. 'సర్' పక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చివరి రోజులు సర్వర్ సమస్య తలెత్తకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఇకపోతే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలా ఉంటే ఏడాది జైలు శిక్ష, జరిమానా పడుతుందని హెచ్చరించారు. ఇదంతా ఒక ఎత్తయితే ప్రవాసుల ఓట్ల గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది జీవనోపాధి కోసం విదేశాల్లో ఉంటున్నారు. వారు అడపాదడపా వచ్చి వెళుతుంటారు. వారి గురించి ఎన్నికల సంఘం తెలియ చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ఓటరు జాబితా ఆధారంగా.. ఎవరికైనా రెండు చోట్ల ఓటు ఉంటే గుర్తించగలుగుతారు. అదే రెండు రాష్ట్రాల్లో ఉంటే దాన్ని ఈసీఐ గుర్తించాల్సి ఉంటుంది. ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తే, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని అంటున్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి రెండు చోట్లా ఓటుహక్కు పొందినవారికి ఈసీఐ జారీచేసే నోటీస్ ఆధారంగా... ఏడాది జైలు శిక్షతో పాటు పెనాల్టీ కూడా పడుతుందని సీఈవో హెచ్చరించారు. 'సర్' ముఖ్య ఉద్దేశం.. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఇతర తప్పులను సరిదిద్ది జాబితాను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం లక్ష్యం. ప్రతి ఒక్క ఓటరూ ఈ పక్రియలో పాల్గొనాల్సిందేనని.. సాధారణ పౌరుల నుంచి సీఎం, పీఎం దాకా ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారం నింపాల్సిందేనని.. ఎవరికీ మినహాయింపులు ఉండవని ఇసి స్పష్టం చేసినా, సామాన్యుల చెంతకరు వెళ్లాల్సిన బిఎల్‌వోలు వెళ్లకుంటే దానికి ఎవరు బాధ్యతులన్నది ప్రశ్న. జీవనోపాధికై గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన తెలుగువారిలో అత్యధికులు గ్రామీణులే. వీరి విద్యార్హతలు అంతంత మాత్రమే. చిన్న చితకా పనులు చేస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా కొంత డబ్బును తమ కుటుంబాలకు పంపుతూ స్వదేశంలోని కుటుంబాలను పోషించుకుంటున్నారు. నే ఈ శ్రామిక జనులలో ఎక్కువ భాగం బడుగు, బలహీన వర్గాల వారే. పరాయి దేశంలో నివసిస్తున్నా, వారి మనసంతా సొంతూరు చుట్టే ఉంటుంది. సర్ కార్యక్రమంలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొదలైన ఆ 'సవరణ' పక్రియ అసంఖ్యాక ప్రవాసులపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపించడం ఖాయం. ఇప్పటి వరకు 'సర్' పూర్తయిన రాష్ట్రాలలో లక్షలాది వలస కార్మికులు, మహిళలు నష్టపోయారు. ఉపాధి వలసలు ఎక్కువగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో 'సర్' ప్రభావం ఉంటుంది. ప్రవాస కార్మికులు అవగాహనా రాహిత్యంతో ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. వారికి సరైన మార్గదర్శకత్వం చేసే నాయకత్వం కూడా కరువయింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, ఒక వ్యక్తి ఒక ప్రదేశంలో ఆరు నెలలకు మించి నివాసం ఉండని పక్షంలో అతను లేదా ఆమె పేరును తొలగించడం ఖాయం. ప్రవాసులే కాదు, రాజకీయ నాయకులు సైతం ఓటరుగా తాము నమోదైన ప్రదేశాలలో నివసిస్తూ ఉండరనేది వేరే విషయం. ప్రవాసులు తమ పాస్‌పోర్టుల్లో చిరునామాగా పేర్కొన్న ప్రదేశంలో ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నది. అయితే దేశవ్యాప్తంగా ఇలా ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే వారి సంఖ్య స్వల్పమే. ప్రవాస ఓటరుగా నమోదయితే రేషన్‌కార్డు గల్లంతవుతుందనే భయానికి తోడుగా పేర్లు, వయస్సులోని వ్యత్యాసాల కారణంగా ఈ రకమైన నమోదుకు అత్యధికులు ఇష్టపడడం లేదు. ప్రవాసులకు సంబంధించిన ఈ కీలక అంశాలపై సరైన సమాచారంతో సుదూర దేశంలో బతుకు దెరువు పొందుతున్న వారికి స్థానిక నాయకులు దిశా నిర్దేశర చేయవల్సిన అవసరం ఉంది. విదేశాలలో, ప్రత్యేకించి గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్న తెలుగువారు లక్షల సంఖ్యలో ఉన్నారు. ఈ తెలుగు ప్రవాసుల ఉనికి విషయమై ఉభయ తెలుగు రాష్ట్రాల్ లో పాలకులకుగానీ, రాజకీయ పక్షాలకుగానీ ఎలాంటి సూచనలు చేయడం లేదు. ఇలా ఇక్కడ లేని వారి పేర్లు తొలగిస్తే విదేశాల్లో బతుకుదెరువు కోసం పోయిన వారి ఓట్లు గల్లంతు అవుతాయి. తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ లాంటి జిల్లాలోని పలు గ్రామాల వారు అనేక మంది గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ మహానగర పాతబస్తీలోని అన్ని నియోజకవర్గాల నుంచి కూడా గల్ఫ్‌కు వలస వచ్చిన ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వీరంతా జాగ్రత్త పడకపోతే ఓటు గల్లంతు ఖాయం.

# బండి సంజయ్ 55వ జన్మదినం జడ్చర్లలో సేవా కార్యక్రమాలు



జడ్చర్ల, జులై 11,(విజన్ ఆంధ్ర):కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 55వ జన్మదినోత్సవం సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఇండస్ట్రియల్ ఏరియాలోని ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావేరమ్మ పేట ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు పుస్తకాలు, పెన్సిల్ లను పంపిణీ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరు మీద పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. హౌసింగ్ బోర్డ్ లోని ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న అనాథలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకులు కలిసి కేక్ కట్ చేసి కేక్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు కొంగలి శ్రీకాంత్, రాష్ట్ర నాయకుడు బోయ బాలకృష్ణ, మధు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకట్, కిసాన్ మోర్చా మురళీకృష్ణ, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు మండల అధ్యక్షులుగా హనుమాన్లు

బాన్సువాడ జులై 11 (విజన్ ఆంధ్ర ). పి ఆర్ టి యు మండల అధ్యక్షులుగా హనుమాన్లు ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అల్లాపూర్ కుశాల్ సమక్షం లో నసురుల్లాబాద్ మండల కార్యవర్గాన్ని రెండు సంవత్సరాల కాల వ్యవధి కి గాను ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా గునిగేరి హన్మండ్లు ప్రధాన కార్యదర్శి గా ఎస్ చంద్ కార్యవర్గ సభ్యులుగా బాలరాజ్ , శ్రీనివాస్ గౌడ్, ఇందిరా, సుజాత, సాయి కిరణ్ చారి, దత్తు, జ్యోతి, లతీఫా బేగం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హన్మండ్లు మాట్లాడుతూ. మండలం లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై మరొకసారి అవకాశం కల్పించినందుకు మండల ఉపాధ్యాయుల కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలం లో ని ప్రతి ఉ



పాధ్యాయి ని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ఛాయాశక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో27న తెలంగాణ జర్నలిస్టుల "ఛలో పార్లమెంట్"

## -జంతర్ మంతర్ లో ఒకరోజు ధర్నా

హైదరాబాద్, జూలై 11 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఈ నెల 27వ తేదీన "తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు. పార్లమెంట్ వర్షాకాలసమావేశాలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల డిమాండ్ల సాధనకై ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు వారు శనివారం నాడిక్కడ మీడియాకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణ చట్టం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు తదితర డిమాండ్ల పై 27న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద (జంతర్ మంతర్ లో) ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన స్కీం ను కేంద్ర ప్రభుత్వం గత కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించలేదని, దీంతో జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసుల సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్"నుఏర్పాటు చేయాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు కొన్ని రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేదని, దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులను నిలువరించేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# విరోక్స్ ఓపెన్ నాలాకు విముక్తి

# ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాలతో హైడ్రా ప్రత్యేక చర్యలు

**అక్రమ స్లాబులు, గోడల తొలగింపుతో పునరుద్ధరించిన నీటి ప్రవాహం**

**యంత్రాలతో చెత్తాచెదారం పూర్తిగా తొలగించిన హైడ్రా బృందాలు**

**గంపల బస్తి అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఫిర్యాదుపై వేగంగా స్పందన**

**వర్షాకాల ముంపు ముప్పుకు ముందస్తు నివారణ చర్యలు**

**నాలాల్లో చెత్త వేస్తే, ఆక్రమిస్తే కఠిన చర్యలు: హైడ్రా హెచ్చరిక**

**సమస్య పరిష్కారంతో ఎమ్మెల్యేకు, అధికారులకు స్థానికుల కృతజ్ఞతలు**




కుత్బుల్లాపూర్, జులై 11 (విజన్ ఆంధ్ర): సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని జీడిమెట్ల టీఎస్ఐఐసీ ప్రాంతంలో ఉన్న విరోక్స్ ఓపెన్ నాలా ఎట్టకేలకు చెత్తాచెదారం, అక్రమ ఆక్రమణల నుంచి విముక్తి పొందింది. చాలాకాలంగా నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారం, అక్రమంగా నిర్మించిన స్లాబులు, గోడల కారణంగా వర్షపు నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి గంపల బస్తి పరిసర ప్రాంతాల్లో ముంపు సమస్య తలెత్తుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లారు. గంపల బస్తి అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఈ సమస్యను స్థానిక కార్పొరేటర్‌తో పాటు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే హైడ్రా అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం హైడ్రా అధికారులు ప్రత్యేక బృందాలతో విరోక్స్ ఓపెన్ నాలా వద్ద విస్తృత స్థాయిలో శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. నాలాపై అక్రమంగా నిర్మించిన స్లాబులు, గోడలను తొలగించడంతో పాటు భారీ యంత్రాల సహాయంతో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. దీంతో వర్షపు నీరు ఎలాంటి ఆటంకం లేకుండా సాఫీగా ప్రవహించే పరిస్థితి ఏర్పడింది. ఈ చర్యలతో వర్షాకాలంలో ముంపు సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నాలాపై మళ్లీ ఆక్రమణలు జరగకుండా, చెత్త వేయకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు. ప్రజల సహకారం అవసరం : హైడ్రా అధికారులుఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాలా ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేశామని తెలిపారు. వర్షపు నీరు నిరాటంకంగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో నాలాల్లో చెత్త వేయడం, ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు : షేక్ ఇస్మాయిల్‌గంపల బస్తి అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, చాలాకాలంగా ఈ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ పరిష్కారం ఆలస్యమైందన్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వెంటనే స్పందించి హైడ్రా అధికారులతో పనులు చేపట్టించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాలా పూర్తిగా శుభ్రం కావడంతో స్థానికులకు ఎంతో ఉపశమనం లభించిందని, గంపల బస్తి ప్రజల తరఫున ఎమ్మెల్యేకు, హైడ్రా అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వేగంగా స్పందిస్తే వర్షాకాల ముంపు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు

# నా మొదటి ఆరు నెలల 6లక్షల జీతం..హరీష్ అన్నకే

సిద్దిపేట సహాయం పొంది మరిచే ఈరోజుల్లో నాకు ఇంజనీరింగ్ సిటు ఇప్పించావు అందుకు నేను మీ ప్రజా సేవలో మీకు తోడువుతా అంటూ రోహిత్ కలసిన సందర్బం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని ఒక్క సారే ఉద్వేగాన్ని ఇచ్చింది. ఉన్నత చదువుల కోసం తాపత్రయ పడిన యువకుడికి ఇంజనీరింగ్ సిటు ఇప్పిచ్చినందుకు కృతజ్ఞత భావంతో తన మొదటి సంవత్సర ప్యాకేజి లో సగభాగం హరీష్ అన్నకే. సిద్దిపేట సేవా కార్యక్రమాలకు ఉడుత సాయం గా అందించాడు. రోహిత్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్, వనిత కుమారుడు రోహిత్ కు విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అండ్ టెక్నాలజీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ లో సిటు కావాలని గతం లో హరీష్ రావు కలసి కోరడం తో నాడు తాను ఒక్క ఫోన్ తో సిటు వచ్చింది సిటు ఇప్పించడంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సహాయం ను రోహిత్ గుర్తుంచుకొని ఇంజనీరింగ్ పూర్తి అనంతరం రిగల్ రెక్సర్డ్ అమెరికా బహుళ జాతి సంస్థ లో రోహిత్ ఉద్యోగం సాధించాడు. వార్షిక వేతనం రూ 12లక్షలు. దింతో తన చదువు కోసం సహాయాన్ని గుర్తు పెట్టుకొని మాజీ మంత్రి హరీష్ రావు మీద ఉన్న ప్రేమ కృతజ్ఞతభావంతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావును కలిసి తన వార్షిక వేతనం లో సగం రూ 6లక్షలను మీకు..సమాజ సేవ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని విరాళం గా అందించారు. హరీష్ రావు సిద్దిపేట ప్రజల కోసం చేస్తున్నసామాజిక సేవ లో భాగంగా ఉడతా సాయంగా నిలిచి భాగస్వామ్యం కావాలని తన ఆకాంక్ష అని రోహిత్ పేర్కొన్నారు. రోహిత్ తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం తో హరీష్ రావు ఉద్వేగ భరితుడు అయ్యాడు. యువ ఉద్యోగి రోహిత్ ఉదారత్వ స్వభావాన్ని మెచ్చుకున్నాడు నెటి తర ఉద్యోగులకు ఆదర్శమని స్ఫూర్తిదాయకమని, ఆయనను హరీష్ రావు సన్మానించి అభినందించారు

# మేము సైతం గంజాయి నిర్మూలనకై కృషి చేస్తాం: వాల్ ఆఫ్ ప్రామిస్ ఫ్రేమ్‌లో సంతకాలు చేసిన గ్రామ యువత

**పర్వతమ్మగూడెంలో "మన ఊరు మన బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్:**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 11( విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని పర్వతమ్మగూడెం గ్రామంలో నిర్వహించిన "మన ఊరు ' మన బాధ్యత" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ పాల్గొన్నారు. గ్రామాన్ని గంజాయి రహితంగా, నేర రహితంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామస్థులకు వీడియో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తూ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని వివరించారు. గంజాయి రహిత గ్రామ నిర్మాణంలో ప్రతి గ్రామస్థుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. గ్రామ భద్రతలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపు, ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గ్రామస్థులు మరియు మీడియా మిత్రులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన "ఝెశ్రీశ్రీ శీట ౹ాతీశీఎఱంవ" (గంజాయి రహిత గ్రామ నిర్మాణానికి ప్రతిజ్ఞ గోడ ) వద్ద గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరిస్తామని, గ్రామ భద్రతకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రతిజ్ఞ పత్రంపై సంతకాలు చేశారు. గ్రామ సర్పంచ్, పాలకవర్గం, యువత మరియు గ్రామ ప్రజలు కలిసి "మన ఊరు ' మన బాధ్యత" కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుండటం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ శాఖ చేపడుతున్న ప్రజా భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలకు ప్రజలు నిరంతరం సహకరించాలని కోరారు. గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొంటూ, గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం అందించిన వారికి రూ. 5,000 వరకు నగదు బహుమతి అందజేయబడుతుందని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొంటూ, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా 87126 56999 నంబర్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మీడియా ప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరం ప్రారంభం



కొత్తకోట జులై 11 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై (ఎం. ఈ ఎస్,యు ) సౌజన్యంతో ఎంఆర్సి క్లినిక్ వనపర్తి నిర్వాహకులు డాక్టర్ ఎం రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బిపిఆర్ గార్డెన్లో ఉచిత కంటిపొర ఇన్ఫెక్షన్ కంటి వైద్య పరీక్షల వైద్య శిబిరం శనివారం ప్రారంభమైంది శిబిరం ప్రారంభమై తొలిరోజే ప్రజలు పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. శంకర నేత్రాయల వైద్య బృందం రోగులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స అందించి కంటిపొర సమస్యతో బాధపడుతున్న వారికి నిపుణుల సలహాలు వైద్య సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరాన్ని మొత్తం పదిలపాటు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు అలాగే శంకర నేత్రాలయ కమిటీ వైద్యశాల చెన్నై కు చెందిన కంటి వైద్య నిపుణులు బృందం ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు కొత్తకోటలోనే కంటి ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా చికిత్సలు చేసి మెరుగైన వైద్య సేవలు అందించినునట్ల పేర్కొన్నారు.

## గిరిజనులను ఆదుకునేందుకు రక్తదాన శిబిరం

### మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విజయనగరం,జులై 11: సాలూర ప్రాంతీయ ఆసుపత్రిలో రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రక్తదానం చేసిన దాతలను అభినందించారు. గిరిజన ప్రాంతంలో రక్తహీనత సమస్యతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు బాధపడుతున్నారన్నారు. అలాగే ప్రమాదాలకు గురైన వారికి రక్తం అందుబాటులో లేక ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. అటువంటివారిని ఆదుకునేందుకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించామని మంత్రి అన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలు అందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. పోలీసులు, ప్రాంతీయాసుపత్రి సిబ్బంది, తెదేపా నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారిని మీనాక్షి, ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ నియోజకవర్గ తెదేపా నేతలు పాల్గొన్నారు.

# బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్ష పదవి నియామకానికి కృతజ్ఞతలు

### -ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తా

### -చంటి ప్రభు

సంగారెడ్డిబ్యూరో, జూలై 11(విజన్ ఆంధ్ర) భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, రఘునందన్ రావు,మాజీ ఎంపీ బీబీ పటేల్ , ఎమ్మెల్సీ అంజి రెడ్డి కి జిల్లా నాయకత్వానికి సీనియర్ నాయకులకు చంటి ప్రభు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని చంటి ప్రభు పేర్కొన్నారు. దళితుల సంక్షేమం, సామాజిక న్యాయం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు దళిత మోర్చాను



మరింత బలోపేతం చేసి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. భారత్ మాతాకీ జై, వందే మాతరం వంటి దేశభక్తి నినాదాలు ప్రతి భారతీయుడి గుండెల్లో మారుమోగాలని అన్నారు. దేశ సమైక్యత, జాతీయతకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, వారి సంక్షేమం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, దళితుల సాధికారత, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని చంటి ప్రభు పేర్కొన్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రతి కార్యకర్తను కలుపుకొని ప్రజల్లో పనిచేస్తానని తెలిపారు. దళిత సోదరులకు భారతీయ జనతా పార్టీ గూర్చి పోహాలు సృష్టిస్తున్నారని అది తప్పని ఆయన అన్నారు. దళితుల అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జగదీష్ పటేల్, ముత్తిరెడ్డి గారి నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జయంత్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, ఎస్సీ మోర్చా సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు మన్నే రవీందర్, బసవరాజ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు పవన్ ముదిరాజ్, కార్పోల్ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, వినోద్ కుమార్ గౌడ్, రామ గౌడ్, సాయి, సత్యనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారిగా నిర్మల్ జిల్లాను సందర్శించిన బాసర జోన్2 డీఐజీ శ్రీ ఆర్. భాస్కరన్, ఐపీఎస్

### జిల్లా పోలీసు అధికారులతో తొలి పరిచయ, సమీక్షా సమావేశం నాణ్యమైన దర్యాప్తు, సమాచార వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి

నిర్మల్ :జూలై 11:విజన్ ఆంధ్ర.బాసర జోన్ ̇ 2 డీఐజీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ ఆర్. భాస్కరన్, ఐపీఎస్., తొలిసారిగా నిర్మల్ జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో తొలి పరిచయ, సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్., డీఐజీ గారికి పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.సమావేశంలో జిల్లా శాంతిభద్రతలు, నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, పోలీసు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో నాణ్యమైన సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసులో శాస్త్రీయ దర్యాప్తు, కేస్ అనాలిసిస్‌కు ప్రాధాన్యతనిస్తూ వేగవంతమైన విచారణ చేపట్టాలని, చట్టాల అమలులో కట్టుదిట్టంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని ఆదేశించారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత



సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్., పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (ప్రా) ద్వారా జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలను డీఐజీకి వివరించారు. ముఖ్యంగా 'పోలీస్ అక్క', 'నారీ శక్తి', 'శివంగి టీమ్', 'గంజా గస్తీ' వంటి కార్యక్రమాలు, మహిళలు, చిన్నారుల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అలాగే 'పోలీస్ అక్క' కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక స్కాచ్ అవార్డు లభించడం నిర్మల్ జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్., నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండలంల్లో ముమ్మరంగా కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (యస్.ఐ.ఆర్ )

### తహసీల్దార్ గంగాపురం రాఘవేందర్ రెడ్డి



మిడ్జిల్ , జూలై 11 , విజన్ ఆంధ్ర భారత ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ) మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిడ్జిల్ మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (యస్.ఐ.ఆర్ ) కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది అని శనివారం ఒక ప్రకటనలో మండల తహసిల్దార్ గంగాపురం రాఘవేందర్ రెడ్డి పేర్కొనారు.ఈ కార్యక్రమంలో అన్ని బూత్ లెవల్ అధికారులు (బి.యల్.ఓ లు), గ్రామ పాలన అధికారులు (జి.పి.ఓ లు), పంచాయతీ కార్యదర్శులు పాల్గొని ఓటర్లకు ఈ యఫ్ ఫారాలు నింపడంలో సహాయం చేస్తున్నారని .మండలంలో మొత్తం 24,792 మంది ఓటర్లు ఉండగా, నేటి వరకు 5,501 ఏన్యుమరేషన్ ఫారాలు మాత్రమే సంబంధిత బి.యల్.ఓ లకు తిరిగి అందాయి. కేవలం 22.21% మాత్రమే డిజిటలైజేషన్ పూర్తైంది. ఇంకా 19,291 ఫారాలు ఓటర్ల వద్దనే ఉన్నాయి.కార్యక్రమం గడువు సమీపిస్తున్నందున, ఓటర్లు తమ వద్ద ఉన్న ఏన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి వెంటనే సంబంధిత బి.యల్.ఓ కు అందజేయవలసిందిగా , ఏన్యుమరేషన్ ఫారాలు సమర్పించకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు జాబితాలో మీ వివరాల ధృవీకరణలో ఇబ్బందులు ఏర్పడి, ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని స్థానిక తహసిల్దార్ గంగాపురం రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రఘు, ఆర్.ఐ లు అంబిక , మాధవి ఉన్నారు.

# భూముల రీ సర్వేను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

### మార్చి-2027 నాటికి మూడు విడతల్లో లక్ష్యం పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లతో సమీక్ష.. పాల్గొన్న కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, జూలై 11 (విజన్ ఆంధ్ర బ్యూరో):రాష్ట్రంలో భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూముల రీ సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు.ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చి రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి సమర్థవంతమైన అమలుకు భూముల



రీ సర్వే అత్యంత కీలకమని పేర్కొన్న మంత్రి, శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో 95 శాతం భూ సమస్యలు పరిష్కారమయ్యాయని వెల్లడిస్తూ, తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రీ సర్వేకు అవసరమైన ఆధునిక పరికరాలు, సిబ్బంది, మౌలిక వసతులను సమకూర్చాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి నెల పురోగతిని సమీక్షిస్తూ, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సర్వే నిర్వహించే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లిస్తామని, విధులకు హాజరుకాని సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూ సేకరణ కారణంగా నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సాదాబైనామా దరఖాస్తులపై త్వరితగతిన నోటీసులు జారీ చేసి పరిష్కారం చూపాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని మంత్రి ఆదేశించారు. రెండో విడత లబ్ధిదారుల ఎంపికలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, ఇసుక, మట్టి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీని గడువులోగా పూర్తి చేసి, ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో భూముల రీ సర్వేను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, గ్రామసభలు నిర్వహిస్తూ నక్షా సర్వేను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ శ్రీధర్ బాబు, సర్వే ఏడీ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ ప్యాటర్న్ జిల్లా పేజీల్లో ప్రచురించే ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి వార్తల శైలికి అనుగుణంగా సంక్షిప్తంగా, స్పష్టంగా రూపొందించబడింది.

## కోర్టు కేసుల సత్వర విచారణకు సమన్వయంతో పనిచేయాలి

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి, రు పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ అధికారులు మరియు కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కోర్టు విచారణలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాక్షులు సకాలంలో కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో, హత్య, దోపిడీ తదితర కేసుల విచారణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులు, దర్యాప్తు అధికారులు మరియు ప్రభుత్వ అభియోగ న్యాయవాదుల మధ్య సమన్వయం మరింత మెరుగుపరచి, కేసులలో నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు సమన్లు, వారెంట్లు, ప్రొక్లమేషన్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

## ఎస్ఐఆర్ డిజిటైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

### 2026 జూలై 20 సోమవారం లోపు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11 ( విజన్ ఆంధ్ర ) : ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ̇ 2026) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ (ఆన్‌లైన్) ప్రక్రియను ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం కుల్కచర్ల మండలములో జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు స్వీకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను గడువులోపు తప్పనిసరిగా ఆన్‌లైన్లో అప్లోడ్ చేసి డిజిటైజేషన్ ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలాగే, ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ సంబంధిత బి.ఎల్.ఓ లని సంప్రదించి ఫారాలను సమర్పించాలని ఆయన కోరారు. ఫారాలు సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉన్నందున , అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని బి.ఎల్.ఓ లకు సమర్పించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గర్ల్స్ )ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లో హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు పై అరా తీశారు.పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరము పదవ తరగతి చదివే విద్యార్థినిలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఆగస్టు 15 వరకు యూనిఫామ్ కుట్టించి విద్యార్థులకు అందజేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తనిఖీలో భాగంగా మండల తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీ డిఓ రామకృష్ణ, డి ఇ ఓ, ఎం ఇ ఓ,సూపర్వైజర్లు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి

### సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు

బద్వేలు, జూలై 11 (విజన్ ఆంధ్ర)బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన ఇంచార్జిగా ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని నియమిస్తున్నట్లు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అధికారకంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రకటించింది. టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.అధికారిక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో శనివారం మధ్యాహ్నం భారీ ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. బద్వేలు నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలుగా మంత్రి బిజీ వేముల వీరారెడ్డి టిడిపికి బలమైన నాయకత్వం వహించాడు. టిడిపి కంచుకోటగా ఉన్న బద్వేలు నియోజకవర్గం ఆయన మరణ అనంతరం ఆయన కుమార్తె ఉప ఎన్నికల్లో విజయమ్మ అఖండ మెజార్టీతో విజయం సాధించి పార్టీ పగ్గాలు చేపట్టింది. అనంతరం 2004 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి విజయం పై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డిసి గోవింద్ రెడ్డి, అంతరం 2009లో ఎస్సీ రిజర్వ్డ్ గా నియోజకవర్గం చేయగా టిడిపి అభ్యర్థి లక్కినేని చెన్నయ్య, పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పి కమలమ్మ విజయం సాధించారు. అనంతరం 2014లో టిడిపి అభ్యర్థి విజయ జ్యోతి పై, వైసిపి అభ్యర్థి తిరువీధి జయరాములు విజయం సాధించారు, అలాగే 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి డాక్టర్ రాజశేఖర్ పై, వైసీపీ అభ్యర్థి డాక్టర్ వెంకటసుబ్బయ్య ఘన విజయం సాధించారు.ఆయన మరణానంతరం, జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన



సతీమణి డాక్టర్ దాసరి సుధా 91 వేల పై చిలుకు ఓట్ల అఖండ మెజార్టీతో గెలుపు సాధించారు. 2024 లో టిడిపి, బిజెపి. జనసేన పార్టీల కూటమి తో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూటమి బిజెపి అభ్యర్థిగా బొజ్జ రోషన్న పోటీ చేయగా ఆయనపై వైసీపీ అభ్యర్థి గా డాక్టర్ సుధ గెలుపొందారు. ఇలా వరుస విజయాలతో వైసిపి పార్టీ నియోజకవర్గంలో బలమైన పార్టీగా రూపాంతరం చెందింది. 2014 నుండి విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి ఇన్చార్జిగా కొనసాగుతూ వచ్చారు. ఈయన కాలములో టిడిపి వరస పరాజయాలు పొందడంతో అధిష్టానం సీరియస్ గా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు బద్వేల్ నియోజకవర్గం లో పర్యటించి గెలుపు సాధించలేకపోయారు. తద్వారా అధిష్టానం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. అప్పటినుండి అధిష్టానం బద్వేల్ ఇంచార్జినీ మార్చాలని యోచనలో అంచెలంచ లుగా ఒక్కొక్క కార్యక్రమాన్ని మంచురి సూర్యనారాయణ రెడ్డికి అప్పగిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో సూర్యనారాయణ రెడ్డి తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలను నియోజకవర్గంలో దిగ్విజయంగా నిర్వహించడంతో పార్టీ ఇన్చార్జి గా ఆయనకు అప్పగించడం జరిగింది అని రాజకీయమేధావులు అనుకుంటున్నారు. మంచురికి బద్వేల్ ఇన్చార్జిని అప్ప చెప్పడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నేలకు ఉంది. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేసిన టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ నాయకులు డాక్టర్ రాజశేఖర్, సీనియర్ నాయకులు డాక్టర్ కొంకుల రాంబాబు,మండల స్థాయి సీనియర్ నాయకులకు రాజకీయంగా న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ఈ నియామకం కేవలం పదవి భర్తీ మాత్రమే కాకుండా బద్వేల్ రాజకీయాలలో టిడిపి నూతన అధ్యాయానికి నాంది పలికిందని కార్యకర్తల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ఇది కీలకంగా మారిందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి నియామకంపై టిడిపి సీనియర్ నాయకులు మాజీ బద్వేల్ టిడిపి మున్సిపల్ అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం పోక్సో కేసులకు అడ్డాగా మారింది

హైదరాబాద్ పోక్సో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకింత ప్రేమ ని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రాఊం పోక్సో కేసులకు అడ్డాగా మారిందని అయన ఆరోపించారు.బండి భగీరథ్ ను 9 రోజులు అరెస్ట్ చేయలేదు. రాజ్ కుమార్ ను 55 రోజులు అరెస్ట్ చేయలేదు. ఫ్యూచర్ సిటీలో అమ్మాయిలకు రక్షణ లేదు. రియల్ ఎస్టేట్ దందా చేసే రేవంత్ బంధువులకే రక్షణ కల్పిస్తున్నారు. ఆరుగురి అమాయకుల హత్య ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.రేవంత్ రెడ్డి పాలనలో అమ్మాయిలకు రక్షణ లేదు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం పోక్సో కేసులకు అడ్డాగా మారింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 గంటల రివ్యూ చేసిన తర్వాత కూడా, పోక్సో నిందితులకు బెయిల్ లభిస్తుంది. నిందితుడిపై కేసు పెట్టిన తర్వాత 50 రోజుల వరకు అరెస్ట్ చేయలేదు. నిందితుడు ఆంటిసిపేటరీ బెయిల్ తీసుకుంటుంటే పోలీసులు ఏం చేశారు? నిందితుడు ఆరుగురు చంపిన తర్వాత కూడా పోలీసులు ఇంకా అరెస్ట్ చేయలేదు. నిందితుడు ఇంకా పరారీలో ఉన్నాడు. పోలీసులు సరైన సమయంలో స్పందించి, నిందితున్ని అరెస్ట్ చేసి జైలుకు పంపితే ఇంతటి దారుణం జరిగేది కాదు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోనే ఈ దారుణం జరిగింది. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో అమ్మాయిలకు రక్షణ లేదు. ఇటీవల బండి సంజయ్ కొడుకు బండి భగీరథ్ ను కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 9 రోజుల వరకు అరెస్ట్ చేయకుండా కాపాడింది. అలాగే రాజ్ కుమార్ అనే నిందితున్ని 55 రోజులుగా అరెస్ట్ చేయకుండా కాపాడారు. ఇపుడు ఆ నిందితుడే ఆరుగురిని చంపి పరారీలో ఉన్నాడు. నిందితుడు యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకుంటే పోలీసులు ఏం చేశారు. బాధిత కుటుంబం ప్రాణ భయం ఉందని చెప్పిన తర్వాత కూడా పోలీసులు పట్టించుకోలేదు.

## కోదాడలో నియోజకవర్గ కేంద్రంలో 17 కోట్ల రూపాయల తో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. కోదాడ నియోజకవర్గ కేంద్రం అధునాతన హంగులతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకొని భూమిపూజ చేసుకున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ప్రజా పాలన ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్ స్టేషన్ లను నిర్మించడానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నాం.ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.ఇప్పటివరకు 327 కోట్ల మంది మహిళలు జీరో టికెట్స్ ఉపయోగించుకున్నారుదాదాపు 11400 కోట్ల పైన ఉచిత ప్రయాణం చేసి డబ్బులు ఆదా చేసుకున్నారు రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది ఆర్టీసీలో ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటే అందులో 35 లక్షల మంది అక్కా చెల్లెల్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారురాఖీ పౌర్ణమి రోజు చరిత్రలో నిలిచిపోయే విధంగా అక్క చెల్లెలు ప్రయాణం చేశారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి ప్రయాణికుల సౌలభ్యం మూడు అంశాలు ప్రాధాన్యత గా నడుస్తుంది కొత్త నియామకాలు చేపడుతున్నాము కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాము కారుణ్య నియమాకాలు చేపట్టాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆర్టీసీ కి సహకారం అందిస్తున్నారు.తెలంగాణ ఆర్టీసీని దేశంలోనే నంబర్-1 ప్రజా రవాణా సంస్థగా తీర్చిదిద్దుతాం దేశంలోనే ఎక్కడ లేని విధంగా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడమే కాదు మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేసిన ఘనత ప్రభుత్వంది.గ్రామ గ్రామాన ఎక్కడ బస్సులు అవసరం ఉంటే అక్కడికి బస్సులు నడుపుతుంది.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ని వెంటనే ఎత్తి వేయాలి : జేఏసీ నాయకుల డిమాండ్

మల్కాజిగిరి, జూలై 11,(విజన్ ఆంధ్ర): జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ని వెంటనే తీసేయాలనిజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఇక్కడ రాంకీ సంస్థ కి వ్యతిరేకంగా ఏర్పడిన జేఏసీ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం డంపింగ్ యార్డ్ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, అధికార పార్టీ నాయకులతో సహా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఇక్కడ డంపింగ్ యార్డ్ఉండటం వల్ల ప్రజలకి ఎంతో అన్యాయం జరుగుతుందని, ఇక్కడ వెలువడే దుర్వాసనతో ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఎంతో మంది చనిపోతున్నారని తెలిపారు. ఇక్కడ భూగర్భజలాలు అంత కూడా పోలిటేడ్ అయిపోతున్న సమయంలో డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుంచి తొలగించాలని, సెంట్రల్ గవర్నమెంట్ కూడా రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. డంపింగ్ యార్డ్ కు వచ్చే లారీలను వెంటనే తగ్గించాలని, ఇక్కడ రామ్కీ సంస్థ నెలకొల్పి, ఇక్కడ పది కిలోమీటర్ల వరకు గ్రౌండ్ వాటర్ అంతా పొలిటేడ్ అయిపోయింది గనుక ఈ యొక్క డంపింగ్ ని పూర్తిస్థాయిలో కూడా వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఇక్కడ ఇదే విధంగా డంపింగ్ యార్డ్ కొనసాగితే, ప్రజలు జీవించడానికి ప్రమాదం అని చెప్పారు. జేఏసీ తలపెట్టినధర్నాని భగ్నం చేసే కోణంలోప్రభుత్వం, వివిధ పార్టీలకు సంబంధించిన ముఖ్య నాయకులు అందర్నీ కూడా రాత్రి ఒంటిగంట సమయంలో ముందస్తుగా హౌజ్ పోయి అరెస్టు చేసి దూరప్రాంతాంలో ఉన్న పోలీస్ స్టేషన్ ల కి తరలించి అనేక ఇబ్బందులకి గురి చేయడం జరిగిందన్నారు. ఇది ఒక తెలంగాణ ఉ



ద్యమంలాగా కొనసాగాలని చెప్పి ఇక్కడ ఎవరైతే పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయి ఉన్నారో, వారందరూ కూడా ముక్తకంఠంతో ఎంపీ ఈటల రాజేందర్ వచ్చినప్పుడు ఇక్కడ అరెస్టయినా ప్రతి నాయకుడు, ప్రతి పార్టీ నుంచి కూడా ఆయనకి చెప్పడం జరిగిందన్నారు. ఇకపై నాయకులు లేకపోయినా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేసినందుకు వారికి, అరెస్ట్ అయిన ప్రతి పార్టీ నాయకులకి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజులలో ఇంకా పెద్ద ఎత్తున ఈ ధర్నాని నిర్వహించి, రామ్కీ సంస్థ మొత్తానికే లేకుండా చేసే ప్రయత్నంలో భాగంగా జేఏసీ ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ఇక్కడ ఉన్న నాయకులు అందరు కూడా శామీర్పేట్ లో ఉన్న ఆల్ పార్టీకి సంబంధించిన నాయకులు ముక్తకంఠంతో జెసికి మద్దతు తెలిపారు. ఇప్పుడు హైదరాబాద్ ను మూడు కార్పొరేషన్లగా విభజించారు. ఇక్కడ ప్రజలందరూ కోరుకునేది ఒకటే, రోజుకి కనీసం మూడు వేల లారీలు డంపింగ్ యార్డ్ కు వస్తున్న సమయాన్ని గమనిస్తూ ఈ లారీలు శాతం తగ్గితే ఆటోమేటిక్ గా ప్రజలకు కూడా ఊరట ఉంటుందన్నారు. గవర్నమెంట్ కూడా పునరాలోచించి ప్రజలకి ఈ యొక్క డంపింగ్ యార్డ్ ని తీసేయడమా లేక మూడు భాగాలుగా విభజించి ప్రజల యొక్క మనోభావాల్ని గౌరవించాలని కోరారు. ఈ ధర్నాలో నాయకులు కౌకుంట్ల చంద్రారెడ్డి,మాజీ చైర్మన్ నాగారం, బీజేపీ పార్టీ బండారి మల్లేష్ యాదవ్ మాజీ వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ కోలా బాలరాజు, శ్రీహరి గౌడ్, యాదవ్, కీసర మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ ,మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శ్రీనివాస్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ నగరం మున్సిపాలిటీ బీజేపీముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భూక్యా నాను నాయక్, మాజీ కౌన్సిలర్ దమ్మైగూడ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ మంగళ పూరి వెంకటేష్,మాజీ కౌన్సిలర్ దమ్మైగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఠాకూర్ గోవింద్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతరాజు, రాములు, ఆర్ జీ కే కాలనీ ప్రెసిడెంట్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈగ రాజు ముదిరాజ్ ,ఆర్ జీ కే కాలనీ జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తగొని శ్రీహరి గౌడ్, 2 బీ హెచ్ కే కాలనీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని నరేష్, ఆర్ జీ కే కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ముబారక్, ఆర్ జీ కే కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులునక్క కిషోర్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు,ఎండీ జలీల్, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# "తెలంగాణ ప్రజాకళ' వైభవానికి చిరస్మరణీయ ముగింపు

### – ఆవిష్కృతమైన మూడు విశిష్ట గీతాలు

హైదరాబాద్ జులై 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : తెలంగాణ జానపద కళలకు సాంస్కృతిక చైతన్యానికి చిరస్మరణీయ పండుగగా ఈ తెలంగాణ ప్రజాకళ మహోత్సవం నిలిచిందని అతిధులు కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి పాల్కురికి సోమన్న మూలవేదికపై 2026 ఏప్రిల్ 1న ప్రారంభమైన "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవాలు ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో మరో రెండు రోజులు పొడిగించబడి, శుక్రవారం 101వ రోజుతో అత్యంత వైభవంగా ముగిసింది. మూడు నెలలకు పైగా దిగ్విజయంగా సాగిన ఈ కళా ఉత్సవం ద్వారా తెలంగాణ జానపద కళా వైభవాన్ని దేశానికి చాటిచెప్పడమే కాకుండా, ఈ కళా ఉత్సవం కళాకారులకు అపూర్వ వేదికగా నిలిచి రాష్ట్ర సాంస్కృతిక చరిత్రలో ఓ విశిష్ట అధ్యాయాన్ని లిఖించింది. ఈ ముగింపు వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళారూపాల సజీవ రూపాన్ని ఆవిష్కరించాయి. గుస్సాడి, చిందు యక్షగానం, ఒగ్గుడోళ్ళ విన్యాసాలు, మహిళా డప్పు కళారూపం, బంజారా నృత్యం, బోనాల నృత్యం, డప్పుల విన్యాసాలు, కోలాటం తదితర జానపద కళాబృందాలు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏజీ ఆఫీస్ నుంచి రవీంద్రభారతి వరకు అంగరంగ వైభవంగా నిర్వహించిన కళాత్మక ఊరేగింపులో పాల్గొని నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణ, జానపద వాయిద్యాల నినాదాలు, కళాకారుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో రవీంద్రభారతి పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.జానపద గేయాలు, సామాజిక చైతన్య గీతాలు, తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచార గీతాలు, సంప్రదాయ నృత్య విన్యాసాలు వరుసగా అలరించగా, కళాభిమానుల కరతాళధ్వనులు, హర్షధ్వానాలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకులు విశేష స్పందన తెలుపుతూ కళాకారులను ప్రోత్సహించి అభినందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ వాణీ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ, "ఎక్కడైతే కవులు, కళాకారులు గౌరవించబడతారో అక్కడ రాజ్యం సుభిక్షంగా ఉ




ంటుంది" అని పేర్కొన్నారు. కళలు సమాజానికి స్ఫూర్తిని అందించే శాశ్వత శక్తి అని, తెలంగాణ ప్రభుత్వం జానపద కళల పరిరక్షణ, కళాకారుల సంక్షేమం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వాణీ ప్రసాద్ "ప్రజాకవిత" పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఈ కళా మహోత్సవాన్ని విజయవంతంగా 101 రోజులు కొనసాగించినందుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు సంపాదించుకొని ఆ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. ఏనుగు నరసింహారెడ్డి అందుకున్నారు. అలాగే ఏనుగు నరసింహారెడ్డి రచించిన హైదరాబాద్ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ఆవిష్కరించే "ముద్దొచ్చె ముద్దొచ్చె హైదరాబాదు" గీతాన్ని అలాగే ప్రముఖ జానపద గాయకుడు విద్యానందాచారి ఆలపించిన సీడీని ఆవిష్కరించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రభాతభేరి" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో విద్యానందాచారి రచించి ఆలపించిన "మత్తులోన మునగకురా మాయదారి మల్లిగా" సామాజిక చైతన్య గీతాన్ని విడుదల చేశారు. అనంతరం "ప్రజాకళ గీతం" ను కూడా వాణి ప్రసాద్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ మూడు విశిష్ట గీతాలు, "ప్రజాకవిత" గ్రంథం సభలో విశేషంగా ప్రేక్షకులప్రశంశలు అందుకుంది.ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్. ఏనుగు నరసింహారెడ్డి సభాధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తూ తెలంగాణ ప్రజాకళ మహోత్సవంలో 2600 మంది కళాకారులకు వారి ప్రతిభను ప్రదర్శింపచేయడానికి అవకాశం కల్పించామని ఇందులో 1000 మంది కళాకారులు మొట్టమొదటిగా ప్రదర్శించిన వారే అని తెలిపారు. ఈ కళా మహోత్సవం కార్యక్రమాలను ప్రతిరోజు కవర్ చేస్తూ పత్రికలలో ప్రచురిస్తున్న విలేఖరులను ఈ సంధర్భంగా ఏనుగు నరసింహారెడ్డి సత్కరించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్. జి.వి. వెన్నెల కళాకారులను సన్మానించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది కళాకారులు, సాహితీవేత్తలు, సంగీత విద్వాంసులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు, కళాభిమానుల సమక్షంలో ముగింపు వేడుకలు కనులపండువగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళారూపాల పరిరక్షణ, ప్రోత్సాహం, భావితరాలకు వాటి వారసత్వాన్ని చేరవేయాలనే మహత్తర లక్ష్యంతో నిర్వహించిన 101 రోజుల "తెలంగాణ ప్రజాకళ" మహోత్సవాలు రాష్ట్ర సాంస్కృతిక చరిత్రలో చిరస్థాయిగా, సువర్ణ ఘట్టంగా నిలిచాయని అతిథులు ,సాహితీవేత్తలు, సాంస్కృతిక ప్రముఖులు, కళాకారులు, ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు.

## ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకోండి: వార్డు కౌన్సిలర్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), జూలై 11: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని 21వ వార్డు కౌన్సిలర్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని 21వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు నమోదు, పేరు, చిరునామా తదితర వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, దామోదర్ గౌడ్, చిత్తారి శ్రీనివాసులు, వార్డు ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కొత్తకోట జులై 11 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ 55వ జన్మదిన వేడుకలను స్థానిక బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబ భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చౌరాస్తాల్లో బాణాసంచ కాల్చి కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, కొమ్ము భరత్ భూషణ్ దాబా శ్రీనివాస్ రెడ్డి, రాసమోని సాయిరాం, సత్యం సాగర్, నవీన్ రెడ్డి, పబ్బ నరేందర్ గౌడ్, కోటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, రాజారామ్, చిన్న, విక్రం, జ్ఞానేశ్వర్, ప్రశాంత్ ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల కంప్యూటరీకరణకు ప్రజలు సహకరించాలి

### పెద్దమారూర్,అయ్యవారిపల్లి గ్రామాల్లో తహశీల్దార్ శ్రీనివాస్ తనిఖీ
### కొల్లాపూర్ నియోజకవర్గంలో 31.41 శాతం.. చిన్నంబావి మండలంలో 34.65 శాతం పూర్తి
### పత్రాల పంపిణీ 99 శాతం పూర్తి..
### నమోదు వేగం పెంచాలని ఆదేశం

ఎచిన్నంబావి, జూలై 11 : (విజన్ ఆంధ్ర)వనపర్తి జిల్లా చిన్నంబావి మండల వ్యాప్తంగా ప్రస్తుతం సాగుతున్న ఓటర్ల వివరాల కంప్యూటరీకరణ (నమోదు) ప్రక్రియను వంద శాతం విజయవంతం చేసేందుకు ప్రజలు, ఓటర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని మండల తహసీల్దార్ కే. శ్రీనివాస్ కోరారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్, అయ్యవారిపల్లి గ్రామాలలో శనివారం ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించి, జరుగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో



పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ఈ ప్రక్రియకు సంబంధించిన అధికారిక గణాంకాలను ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు.మండలంలో 34.65 శాతం నమోదు: జూలై 11 నాటికి అందిన నివేదికల ప్రకారం.. చిన్నంబావి మండల పరిధిలోని 32 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 24,724 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 8,529 మంది వివరాలను కంప్యూటర్లలో నమోదు చేశారు. అంటే మండలంలో ఇప్పటివరకు 34.65 శాతం ప్రక్రియ పూర్తయింది. ఇంకా 16,156 మంది ఓటర్ల వివరాలు నమోదు కావాల్సి ఉంది.ఎనియోజకవర్గ సగటు 31.41 శాతం కొల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పరిశీలిస్తే..మొత్తం 9 మండలాల పరిధిలోని 284 పోలింగ్ కేంద్రాలలో 2,42,699 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 76,226 మంది వివరాలు నమోదయ్యాయి. నియోజకవర్గ సగటు 31.41 శాతంగా నమోదు కాగా, నియోజకవర్గ సగటు కంటే చిన్నంబావి మండలం (34.65%) కొంత మెరుగైన స్థానంలోనే ఉందని తహశీల్దార్ తెలిపారు.ు పెద్దమారూర్‌లో 99 శాతం పంపిణీ పూర్తి: పెద్దమారూర్ గ్రామంలో ఓటర్ల పత్రాల పంపిణీ 99 శాతం పూర్తయిందని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఇక్కడి రైతు వేదిక వద్ద ఓటర్ల పత్రాలను ఎలాంటి తప్పులు లేకుండా నింపడంలో యువకులు, గ్రామ ప్రజలు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని కోరారు. ఓటర్లు ఇచ్చే పత్రాలను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఎముఖ్యంగా కుటుంబంలో మరణించిన వారి వివరాలు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను సరిచూసుకొని ఓటర్ల జాబితాను శుద్ధి చేయడానికి ఈ ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు (ఆర్ఐ) కురుమూర్తి, పంచాయతీ అధికారి (జీపీఓ) శ్రీశైలం, బూత్ స్థాయి అధికారులు గోవిందమ్మ, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన అలవాట్లు ? ఆనందకర బాల్యం

### – రుద్రంపూర్‌లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ ర్యాలీ

కొత్తగూడెం పిల్లల్లో నులి పురుగుల సమస్యను నివారించి, వారి ఆరోగ్యవంతమైన ఎదుగుదలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జూలై 13న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయనుంది. ఇందులో భాగంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఏ.నాగ కుమారి ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నులి పురుగులు కలుషిత ఆహారం, నీరు, పరిశుభ్రత లోపం వల్ల శరీరంలోకి ప్రవేశించి పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, కడుపు నొప్పి, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలకు దారితీస్తాయన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు ఆరోగ్య శాఖ సూచించిన మేరకు నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఆరోగ్య నిపుణులు సూచించిన ముఖ్య జాగ్రత్తల్లో భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవడం, గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, చెప్పులు ధరించడం, మరుగుదొడ్లను వినియోగించడం, సురక్షితమైన తాగునీరు సేవించడం, ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేసి, మూతపెట్టి ఉంచడం ఉన్నాయి. అలాగే నులిపురుగుల నివారణ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవని, అవి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వైద్యాధికారులు తెలిపారు.

# మద్యం మత్తు.. ఆస్తి ఆశ.. మేనమామ హత్య

### నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు
### హత్యకు ఉపయోగించిన బండరాయి, ద్విచక్ర వాహనం స్వాధీనం

రాజన్న సిరిసిల్ల, జూలై 11 (విజన్ ఆంధ్ర బ్యూరో):సిరిసిల్ల పట్టణంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన మేనమామ హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేసులో నిందితుడైన పుప్పాల శ్రీకాంత్ (35), ప్రస్తుతం వేములవాడ న్యూ అర్బన్ కాలనీ నివాసిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన బండరాయి, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.పోలీసుల కథనం ప్రకారం.. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన శ్రీకాంత్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై పనులు మానేసి జల్సాలకు అలవాటు పడ్డాడు. కుటుంబ కలహాల కారణంగా ఆరు సంవత్సరాల క్రితం భార్య ఇద్దరు పిల్లలతో కలిసి విడిచి వెళ్లిపోయింది. అనంతరం తల్లితో కలిసి



సిరిసిల్లలో నివసిస్తూ మద్యం కోసం తరచూ డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు.సుమారు ఐదు నెలల క్రితం తన తల్లి సోదరుడు రాగుల ఎల్లయ్య ఇంటికి వెళ్లిన సమయంలో అక్కడికి వెళ్లిన శ్రీకాంత్ డబ్బుల కోసం గొడవకు దిగాడు. తల్లిని వేధిస్తున్నాడని ఎల్లయ్య మందలించి, కొట్టడంతో అతనిపై తీవ్ర కక్ష పెంచుకున్నాడు. ఎల్లయ్యకు భార్యా పిల్లలు లేకపోవడంతో హత్య చేసి ఇంటిని స్వాధీనం చేసుకుని, విక్రయించిన డబ్బుతో జల్సాలు చేయాలని పథకం రచించినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. నాలుగు నెలల క్రితం తల్లి మరణించడంతో తన యోచనను అమలు చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.జూలై 4న సిరిసిల్ల మార్కెట్‌లో ఎల్లయ్యను కలిసిన శ్రీకాంత్, ముందుగా వేసుకున్న పథకం ప్రకారం పెద్దూరు శివారుకు తీసుకెళ్లి కల్లు, మద్యం తాగించాడు. బాధితుడు మత్తులోకి వెళ్లిన అనంతరం గొంతు నులిమేందుకు ప్రయత్నించగా ప్రతిఘటించడంతో సమీపంలోని బండరాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం శవాన్ని పాత బట్టలతో కప్పి అక్కడి నుంచి పరారయ్యాడు.

మరుసటి రోజు రాగుల ఎల్లయ్య కనిపించకపోవడంతో కుటుంబ సభ్యురాలు రాగుల శారద సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడి కదలికలను గుర్తించి, హైదరాబాద్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా సిరిసిల్ల ఎల్లమ్మ చౌరస్తా వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 11 (విజన్ ఆంధ్ర)విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. శనివారం ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పూల బొకే అందజేసి స్వాగతించారు. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్ మాట్లాడుతూ విదేశీ పర్యటనలో తెలంగాణ చీ=×లను కలిసిన మాజీ మంత్రి, రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, కుంటుపడిన అభివృద్ధి తదితర అంశాలను వివరించి చైతన్యపరిచారని, బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్ రావు, రఘువర్ధన్ రెడ్డి, గంధం పరంజ్యోతి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, హర్షవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ చారి, ఖాదర్ షా, బలీద్ పల్లి అంజి తదితరులు పాల్గొని స్వాగతం పలికారు.

## ఎఫ్ టిఏ రద్దు చేయాలి

### జూలై 22 నిరసనలను జయప్రదం చేయాలి

### సంయుక్త కిసాన్ మోర్చా



వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 11 (విజన్ ఆంధ్ర)స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టి ఏ)ను రద్దు చేయాలని, జూలై 22న జరిగే నిరసనలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. కరువు పరిస్థితుల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసింది. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్కేయం రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య, జిల్లా కన్వీనర్ రాబర్ట్, రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పృథ్వినందం, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూలై 22న అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని, గ్రామాల్లో రైతులను కలిసి ఎఫ్ టి ఏ రద్దు, జ2+50% ప్రకారం ఎమ్మెస్ పి ప్రకటన కోసం సంతకాలు సేకరించాలని తెలిపారు. జూలై 24న ఎఫ్ టి ఏపై ఇరు దేశాలు సంతకాలు చేయడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, దీనికి వ్యతిరేకంగా 22న రైతులతో నిరసనలు, ప్రతిజ్ఞలు చేయించాలని ఎస్కేయం దేశవ్యాప్త పిలుపు ఇచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతు రుణ విమోచన చట్టం అమలు చేసి, రైతుల రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని 12 రాష్ట్రాల్లో కరువు (ఎల్-నినో) పరిస్థితుల కారణంగా విత్తనాలు మొలకెత్తకుండా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, పంట రుణాల వడ్డీ మాఫీ లేదా పూర్తి రుణ మాఫీ చేయాలని కోరారు. ఎఫ్ టి ఏ కు వ్యతిరేకంగా జరిగే లిదిష్టిబొమ్మ దహనం, ఇతర ఆందోళనల్లో రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎస్కేయం నాయకులు కోరారు. ఈనాడు పత్రిక రూపంలో

## రైతును కంటికి రెప్పలా కాపాడుతున్నాం

### 9 రోజుల్లో వనపర్తి నియోజకవర్గ రైతులకు రూ.99.04 కోట్లు జమ

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 11 (విజన్ ఆంధ్ర)రైతు సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు రైతు భరోసా నిధుల విడుదలే నిదర్శనం అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల 40 వేల 286 మంది రైతులకు రూ.8,759.60 కోట్లు విడుదల చేశామని తెలిపారు. వనపర్తి జిల్లాలో 1,83,011 మంది రైతుల ఖాతాల్లో రూ.212.57 కోట్లు జమయ్యాయని, వనపర్తి నియోజకవర్గంలో 92,115 మంది రైతులకు కేవలం 9 రోజుల్లోనే రూ.99.04 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతు భరోసాతో పాటు రూ.2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, పారదర్శక ధాన్యం కొనుగోళ్లు వంటి చర్యలతో రైతులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలపై సబ్సిడీలు రద్దు చేసి రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. రైతు నవ్వితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రైతు సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి కొలమానం. ప్రతి ఎకరానికి, ప్రతి రైతు కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విజన్ ఆంధ్ర ఎఫెక్ట్

# నారాయణ పాఠశాలకు షోకాజ్ నోటీసులు!!

### రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలి
### ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన
### ప్రైవేట్ స్కూల్‌పై ఎంఈవో చర్యలు
### పుస్తకాల విక్రయంపై కఠిన హెచ్చరిక
### గుర్తింపు రద్దుకు డిఈఓకు సిఫారసు






పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 11 (విజన్ ఆంధ్ర):రామగుండం పరిధిలోని నారాయణ పాఠశాలకు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన నేపథ్యంలో షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి (ఎంఈవో) జింక మల్లేష్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రిని బలవంతంగా విక్రయించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో నారాయణ పాఠశాలలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించకుండా పుస్తకాల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. శుక్రవారం రోజు ఒక అపార్ట్మెంట్ లో పుస్తకాలు స్లాట్ చేయడంపై వచ్చిన కథనాల నేపథ్యంలో వెంటనే పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, రెండు రోజులలోపు పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించినట్లు చెప్పారు. యాజమాన్యం ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోయినా, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయినా పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)కు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఏ ప్రైవేట్ పాఠశాల కూడా తమ ప్రాంగణంలో పుస్తకాలు, యూనిఫాంలు లేదా ఇతర వస్తువులను విక్రయించకూడదని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే విధంగా వ్యవహరించడం సహించబోమన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమకు ఎదురయ్యే ఇలాంటి సమస్యలను విద్యాశాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాల్సిన బాధ్యత ఉందని ఎంఈవో జింక మల్లేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమాలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## కొత్తూరు గుట్ట పై ఘనంగా "వరద పాశం" ఆచారం నిర్వహణ

### లక్ష్మీనరసింహస్వామికి పాయస నైవేద్యం, వర్షాల కోసం ప్రత్యేక పూజలు.



ములుగు జూలై 11 ;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు మండలం కొత్తూరు గ్రామంలోని దేవుని గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పురాతన ఆలయంలో గ్రామస్తులు "వరద పాశం" ఆచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ శుద్ధి నుండి పాయస నైవేద్యం వరకు ముందుగా కొత్తూరు గ్రామంలోని గ్రామదేవతలందరికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు దేవుని గుట్టకు చేరుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ శుద్ధి అనంతరం బియ్యం, బెల్లం, పాలు, చక్కెర, కొబ్బరితో కోనేరు నీటితో పాయసాన్ని తయారుచేశారు. ఈ పాయసాన్ని బండలపై పోసి భక్తులు నాలుకతో నాకే "వరద పాశం" ఆచారాన్ని పాటించారు. అనాదిగా వస్తున్న ఆచారం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలనే నమ్మకంతో గ్రామస్తులు పూర్వకాలం నుండి ప్రతి ఏటా ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇది ఆ ప్రాంతంలోని ఒక విశిష్టమైన, వింత ఆచారంగా ప్రసిద్ధి చెంది. ఈసారి కూడా గ్రామస్తులంతా ఐకమత్యంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ "వరద పాశం" కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 11 (విజన్ ఆంధ్ర)భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యమన్నారు. భూ భారతి సమర్థవంతంగా అమలు కావాలంటే రీ-సర్వే తప్పనిసరి అన్నారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలు ఎంపిక చేసి రీ-సర్వే చేపడతామని తెలిపారు. దీనికి 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లతో సమన్వయం చేయాలని సూచించారు. రీ-సర్వేకు అవసరమైన నాణ్యమైన పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, లైసెన్స్ సర్వేయర్లకు నిర్దేశిత పేమెంట్, బీమా, సామాజిక భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మొదటి విడత నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, రెండో విడతలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యార్థుల యూనిఫాంల పంపిణీపై సెర్ప్ సీఈఓ దివ్య మాట్లాడుతూ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు, ఆగస్టు 15 నాటికి అందరు విద్యార్థులకు కనీసం ఒక జత యూనిఫాం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 26 వేల మంది స్వయం సహాయక సంఘాల టైలర్ల ద్వారా కుట్టిస్తున్నామన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సర్వే ఏడి శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 11 (విజన్ ఆంధ్ర)ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్) లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రతి బి ఎల్ ఓ రోజుకు కనీసం 100 ఫారాలను డిజిటలైజ్ చేయాలని సూచించారు. శనివారం కలెక్టర్ ఆర్డీఓ కార్యాలయం, కేడీఆర్ నగర్, చందాపూర్ గ్రామాల్లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ పురోగతిని పరిశీలించి బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైతే వాలంటీర్ల సహాయం తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజలు నింపిన ఫారాలను తప్పనిసరిగా బి ఎల్ వో లకు అందజేయాలని విస్తృత అవగాహన కల్పించాలని, ఫారాలు సమర్పించకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగే అవకాశం ఉందని ప్రజలకు స్పష్టంగా వివరించాలని కోరారు. ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ హెల్ప్‌డెస్క్ ను పరిశీలించి, 2002 ఎస్ ఐ ఆర్ వివరాలు గుర్తించడంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది సహకరించాలని ఆదేశించారు. కేడీఆర్ నగర్ లో కొంతమంది బి ఎల్ ఓ లు ఫారాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు అందజేసి, సకాలంలో సేకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కఠినంగా హెచ్చరించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. తనిఖీల్లో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్లాస్టిక్ సర్జరీతో మారిన పెద్దగూడెం విద్యార్థిని జీవితం



వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 11 (విజన్ ఆంధ్ర)పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ల్యాండ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరిలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు ద్వారా పెద్దగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ 7వ తరగతి విద్యార్థిని మహేశ్వరికి ఉచితంగా సర్జరీ చేయించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డీసీపీ పి. మధుకర్ స్వామి సారథ్యంలో జరిగిన ఈ క్యాంపులో అమెరికన్ డాక్టర్లు పాల్గొన్నారు. పుట్టుకతో నుదుటిపై వెంట్రుకలతో కూడిన నల్లటి మచ్చతో ఇబ్బంది పడుతున్న మహేశ్వరికి ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చికిత్స అందించారు. సర్జరీ అనంతరం విద్యార్థిని మహేశ్వరి ఎంతో చురుగ్గా ఉందని తల్లి, పాఠశాల జిహెచ్‌ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు జానకి, కొండన్న సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రిలో లక్షకు పైగా ఖర్చు అవుతుందని చెప్పిన ఈ సర్జరీని ఉచితంగా చేయించిన డీసీపీ మధుకర్ స్వామి, డాక్టర్ విద్యాభూషణ్, డాక్టర్ గులాబీరాణి, గద్దె భాస్కర్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరిలో ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపులు నిర్వహిస్తామని, అవసరమైన గ్రామీణ నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 13న వనపర్తికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### రూ.139 కోట్ల నూవీ రోడ్డు పనులకు శంకుస్థాపన



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 11 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు వనపర్తి నియోజకవర్గానికి విచ్చేయనున్నారు. ఈ పర్యటనలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ డా. మల్లు రవి కూడా పాల్గొననున్నారు. నర్సింగాయపల్లి డిగ్రీ కాలేజ్ వద్ద హెచ్‌ఏఎం ప్రాజెక్టు కింద రూ.139 కోట్ల వ్యయంతో వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. శంకుస్థాపన అనంతరం 1000 మంది కార్యకర్తలు, యువతతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీ గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ గాంధీ చౌరస్తా, ఇందిరా గాంధీ చౌరస్తా, భగీరథ చౌరస్తా మీదుగా సాగి ఆర్ జి గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుంటుంది. అనంతరం ఆర్ జి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తదితరులు పాల్గొననున్నారు.

### తిరుమల కొండకు పోటెత్తిన వాహనాలు

తిరుమల తిరుమల కొండకు శనివారం వాహనాలు పోటెత్తాయి. ఆదివారంతో మంచి రోజులు ముగుస్తున్నాయి. మూడాలు ముంచుకొస్తున్నాయని భక్తులు తిరుమలకు బారులు తీరారు. పైన పార్కింగ్ ఇబ్బందులు తెలిసినప్పటికీ అలిపిరి వద్ద వాహనాలను అనుమతించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు ఈ స్థాయిలో పైకి వెళ్తుంటే.. ఇంక దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్య ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చని..సోమవారం వరకు తిరుమల ప్రయాణం వాయిదా వేసుకోవడం మంచిదని అధికారులు అంటున్నారు.

# దోషులకు శిక్ష పడేలా బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటాం

నిజామాబాద్ జూలై 11 ఇటీవల కువైట్ దేశంలో హత్యకు గురైన గుగ్లోత్ కైలాస్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉండడంతో పాటు నిందితులకు శిక్ష పడేలా చూస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం డిచ్ పల్లి మండలం కొరట్ పల్లి తండా లో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కొడుకును కోల్పోయిన తల్లితండ్రులు ఎమ్మెల్యే వద్ద కన్నీరుమున్నీరయ్యారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. స్థానిక పోలీసుల నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరారీలో ఉన్న మరొకరిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కాగా తక్షణ సాయంగా రూ. 10 వేలు కుటుంబానికి అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించి మాట్లాడుతూ.. ఇటీవల కువైట్ లో కైలాస్ అనే వ్యక్తి మృతి చెందగా.. పక్క గ్రామస్తులే హత్య చేసినట్లుగా ప్రాథమిక నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. కాగా బ్రతుకు దెరువు కోసం ఇతర దేశాలకు వెళ్లి ఉద్యోగం చేస్తున్న యువకుడు ఇలా అకాల మృతి చెందడం బాధాకరం అన్నారు. ఈ ఘటనలో ఇప్పటికే సంబంధిత అధికారులతో మాట్లాడడంతో పాటు.. ఎన్నారై రాష్ట్ర అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయం అందిస్తామన్నారు. అదేవిధంగా ఇప్పటికే నిందితుల్లో ఒకరిని కువైట్ లో పోలీసులు అదుపులోకి తీసుకోగా .. మరొకరు పరారీలో ఉన్నట్లు పోలీసుల ద్వారా తెలిసిందన్నారు. త్వరలోనే అతన్ని కూడా అదుపులోకి తీసుకొని చట్టప్రకారం వారికి శిక్ష పడేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, మునిపల్లి సాయ రెడ్డి, అమృతపూర్ గంగాధర్, పొలసాని శ్రీనివాస్, తారాచంద్ నాయక్, రాంచందర్ గౌడ్, శ్యాంసన్, జహూర్, సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బూత్ స్థాయి అధికారిపై క్రమశిక్షణా చర్యలు

బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్

బద్వేలు 124-బద్వేల్ (ఎస్సి) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం, పోలింగ్ కేంద్రం నెం. 265, యన్.రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి. గురప్ప, గ్రామ రెవెన్యూ అధికారిగా సర్ -2026 కార్యక్రమంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించబడింది. అనగా, ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేయడం, 2002 నాటికి అర్హులైన వారి వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయించడం, అలాగే వాటిని బూత్ లెవెల్ యాప్‌లో ఆన్‌లైన్ చేయించడం వంటి విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధుల్లో ఎలాంటి మెరుగుదల కనబరచలేదు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా ఎన్నికల అధికారిడ జిల్లా కలెక్టర్, కడప పోలింగ్ కేంద్రం నెం. 265, యన్. రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.గురప్ప, గ్రామ రెవెన్యూ అధికారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టి, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది.

# దివ్యాంగురాలి ఆవేదనను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్

### మూడు చక్రాల వాహనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ, సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆరా,

పెద్దకొత్తపల్లి జులై 11 : (విజన్ ఆంధ్ర)నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దేవమ్మ వినతిని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఎంతో శ్రద్ధగా ఆలకించి, ఆమె సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం అక్కడి ప్రజలను ఆకట్టుకుంది. శనివారం నాయినిపల్లి మైసమ్మ దేవస్థానాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్, ఆలయ పరిసరాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవమ్మ తన దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్‌కు వివరించారు.



ఎక్కడికన్నా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, ఒక మూడు చక్రాల మోటారు వాహనం లభిస్తే తన జీవితం ఎంతో సులభమవుతుందని ఆమె జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. దేవమ్మ మాటలను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమె వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆమెకు మూడు చక్రాల వాహనం మంజూరయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని దేవమ్మకు స్వయంగా హామీ ఇచ్చారు. అంతటితో ఆగకుండా, దేవమ్మకు దివ్యాంగుల పింఛన్ సక్రమంగా అందుతోందా? ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా? అనే అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆమెను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించడం ప్రజాపాలనలో ముఖ్యమైన అంశమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు . ప్రజలకు అవసరమైన సేవలు, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ దేవమ్మ సమస్యను మానవీయ కోణంలో పరిశీలించి వెంటనే స్పందించిన తీరు అక్కడున్న ప్రజల ప్రశంసలతో ముంచెత్తారు. జిల్లా కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మక్తల్ నియోజకవర్గానికి రూ.320 కోట్లతో...హ్యామ్ రోడ్లు

### 13న పైలాన్ ఆవిష్కరించి పనులు ప్రారంభించనున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి మక్తల్- నారాయణపేట ఫోర్లైన్ రోడ్డుకే రూ.237 కోట్లు బహిరంగ సభ విజయవంతం చేయాలని కాంగ్రెస్ నేతల పిలుపు

మక్తల్ , జులై 11 (విజన్ ఆంధ్ర)మఖ్తల్ నియోజకవర్గానికి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో ఏకంగా 320 కోట్ల రూపాయల నిధులు హ్యామ్ రోడ్ల కింద మంజూరు అయ్యాయని, ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి లు పైలాన్ ఆవిష్కరించి పనులు ప్రారంభిస్తారని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్కారి రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,





మాగనూరు మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి, వాకిటి హనుమంతు తెలిపారు. పైలాన్ ఏర్పాటు పనులను పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ...మఖ్తల్ నియోజకవర్గానికి ఏకంగా రూ. 320 కోట్లను హ్యామ్ రోడ్ల కింద మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేయించుకుని వచ్చారని, ఇందులోమఖ్తల్ - నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు కు రూ.237.71 కోట్లు మరికల్ - మినాస్ పూర్ - లింగంపల్లి రోడ్డు కు రూ.49.57 కోట్లు, ఆత్మకూరు - మరికల్ రోడ్డు కు రూ.22.47 కోట్లు,మాగనూరు మండలం నల్లగట్టు - హిందూపూర్ రోడ్డుకు రూ.10.49 కోట్లు కెటాయించడం జరిగిందని వివరించారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు మఖ్తల్ పట్టణంలోని గురుకుల సమీపంలో నారాయణపేట రోడ్డుకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరిపైలాన్ ఆవిష్కరించి, పనులు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందని, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నారాయణపేట రోడ్డు దశాబ్దాల తరబడి అధ్వాన్నంగా తయారైందని, గత ప్రభుత్వంలో ప్రజలు ఎంత మొత్తుకున్నా పాలకులు పట్టించుకోలేదని, మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని, డబుల్ లైన్ రోడ్డు ను దూర దృష్టి తో ఫోర్ లైన్ రోడ్డు గా మార్చి రూ.237 కోట్ల నిధులు తీసుకువచ్చారని అన్నారు. మఖ్తల్ నుంచి సింగారం గేట్ వరకు మధ్యలో డివైడర్ ఏర్పాటు తో... మొక్కలు నాటి, దారి పొడవునా లైట్లతో అత్యాధునిక స్థాయిలో కేవలం 8 నెలల్లో పూర్తి చేసేలా పనులు సాగుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఇద్దరు ఎమ్మెల్యేలు రహదారి గుండా ప్రయాణించినా నారాయణపేట రహదారి బాగు చేయలేదని, మంత్రి వాకిటి శ్రీహరి దూర దృష్టి తో 25 ఏళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫోర్ లైన్ రోడ్డు కు శ్రీకారం చుట్టి, 8 నెలల్లో పూర్తి చేసి చూపిస్తారని అన్నారు. వేల కోట్లు తీసుకువచ్చి, నియోజకవర్గం ను మంత్రి వాకిటి శ్రీహరి అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు అండగా నిలిచి, పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నారాయణ, శంకర్, కరీమ్ అంజప్ప, బహదూర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాం

### - మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

కొత్తగూడెం అమలుకు నోచుకోని హామీలతో అధికారంలోకి వచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా చింతకాని పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులను దూషించడం సరైంది కాదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. హామీలు అమలు చేయడం చేతగాని ముఖ్యమంత్రి, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందని, నేటి కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో దివాలా తీసి అప్పులపాలు అయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేతనైతే రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. ప్రాజెక్టులపై కనీసం అవగాహన లేని ముఖ్యమంత్రిని ప్రజలు అసహ్యించుకుంటున్నట్లు తెలిపారు.

# పేరుకు మాత్రమే నీళ్ల ట్యాంకు.. విద్యార్థులకు తప్పని తిప్పలు



ఇటిక్యాల జులై 11 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బుడ్డారెడ్డిపల్లి గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలకు మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు మంచినీళ్ల ట్యాంకు మంజూరు అయింది. పనులు కూడా పూర్తి కావడం జరిగింది. ప్రస్తుతం అక్కడ విద్యార్థిని విద్యార్థులకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ తాగునీటి అవసరాల కోసం కనీస వసతులైన కుళాయిలు ఏర్పాటు చేయలేదు. అలాగే సాతర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 54 మంది విద్యార్థినిలు 37 మంది పాఠశాలలోవిద్యనుఅభ్యసించుచున్నారు. ఈ పాఠశాలలో రెగ్యులర్ టీచర్లు ముగ్గురు కాగా, డిప్యూటేషన్ పై నలుగురు టీచర్లు పనిచేస్తున్నారు. హిందీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నదనీ ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ మీడియాకు తెలియజేశారు. అలాగే మిగతా సబ్జెక్టుల వారు డిప్యుటేషన్ పై వివిధ గ్రామాల నుండి వచ్చి వారంలో రెండు రోజులు హిందీ సబ్జెక్టును బోధించడం జరుగుతుందనీ ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు త్రాగు నీటి బిందెలతో విద్యార్థులకు భోజనం అనంతరం గ్లాస్ లు, బాటిల్లతో నీళ్లు పోయడం జరుగుతుందని కనుక విద్యార్థులతీవ్ర ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విద్యార్థుల సమస్యను పరిష్కరించవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. దీనికంతటికీ కారణం ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు.

# కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలకండి!!

### కార్మికులంతా భారీగా తరలిరండి తాడిచెర్ల బ్లాకులపై కృతజ్ఞత తెలుపుదాం సింగరేణి కోసం చారిత్రాత్మక నిర్ణయం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 11 (విజన్ ఆంధ్ర):తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయింపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సింగరేణి సంస్థకు, కార్మికులకు ఎంతో మేలు చేసే చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మంగళవారం సింగరేణి రామగుండం రీజియన్‌కు విచ్చేసి సింగరేణి కార్మికులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలకాలని ఆమె పిలుపునిచ్చారు. తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించడం వల్ల సంస్థ భవిష్యత్తు మరింత బలోపేతం కావడంతో పాటు వేలాది



మంది కార్మికుల ఉపాధికి భరోసా లభిస్తుందని సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ కీలక నిర్ణయం కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు తమ కృతజ్ఞతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతుగా ప్రతి కార్మికుడు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కందుల సంధ్యారాణి తన పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు కబ్జాపై ఎమ్మెల్యేకు వినతి!!

### పద్మావతి కాలనీ సమస్యపై తక్షణ స్పందన రోడ్డు ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు కాలనీ ప్రజల్లో కొత్త ఆశలు సమస్య పరిష్కారానికి తొలి అడుగు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు నాగండ్ల రవికుమార్

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 11 (విజన్ ఆంధ్ర):పద్మావతి కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న రోడ్డు కబ్జా సమస్యకు పరిష్కారం దిశగా ఆశాజనక పరిణామం చోటుచేసుకుంది. కాలనీలో 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు అపార్ట్మెంట్ సమీపం నుంచి ఉంజిల్ వేణుమాధవ్ నివాసం వరకు ఉన్న రోడ్డును కబ్జా చేయడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నాగండ్ల రవికుమార్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వివరించిన వెంటనే ఎమ్మెల్యే స్పందించిన తీరు కాలనీ ప్రజల్లో కొత్త ఆశలను నింపింది. ఆలస్యం చేయకుండా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారికి ఫోన్ చేసి వెంటనే పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



ఆదేశించడం ప్రజాప్రతినిధిగా ఆయన బాధ్యతాయుత వైఖరికి నిదర్శనంగా నిలిచింది. ఎన్నోసార్లు వినిపించినా పరిష్కారం కాని సమస్యపై ఈసారి సానుకూల స్పందన రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి స్పందించిన ఎమ్మెల్యేకు కాలనీ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి సమర్థంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన కార్పొరేటర్ సాగి సంతోష్ రావు, పద్మావతి కాలనీ అధ్యక్షులు నాగండ్ల రవికుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటై ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి వెంట వచ్చిన కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, సభ్యులు చూపిన ఐక్యత కాలనీ భవిష్యత్తుకు బలమైన పునాది అని అభిప్రాయపడ్డారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుని రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీవాసులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల, జనరల్ సెక్రటరీ రాచర్ల శ్రీనివాస్ తెలిపారు.

# రసరమ్యంగా సాగిన 'శ్రీ రాగరమ్య' సంగీత నృత్యోత్సవం











హైదరాబాద్ జూలై 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రఖ్యాత సాంస్కృతిక సేవా సంస్థ "శ్రీ రాగరమ్య కల్చరల్ అండ్ సోషల్ యాక్టివిటిస్ ఆర్గనైజేషన్" వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ నిర్వాహకురాలు 'రమ్య' సమర్పణలో కలకారులు నేత్రపర్వంగా ప్రదర్శించిన 'సకల కళల సమ్మేళనం' సంగీత నృత్యోత్సవం కార్యక్రమం రసరమ్యంగా సాగింది, ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది, అలరించింది. శుక్రవారంనాడు రవీంద్రభారతి మెయిన్ హాల్, హైదరాబాద్ లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ సాంస్కృతిక సంస్థలలో కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, ఫోక్, సంగీతం, వాయిద్యాలు నేర్చుకుంటున్న 200 కు పైగా కళాకారులు తమ అమోఘమైన ప్రతిభతో సుమధురంగా, శ్రవణానందకరంగా, కనువిందు చేస్తూ వివిధ సంగీత నృత్య కళాంశాలను అద్భుతంగా ప్రదర్శించి అందరి ప్రశంశలను అందుకున్నారు. ఈ సంగీత నృత్యోత్సవం సకల కళల సమ్మేళనం కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సీనియర్ పాత్రికేయుడు, కళారత్న హాస్యబ్రహ్మ డాక్టర్. శంకర నారాయణ, నేషనల్ కోఆర్డినేటర్ ఎక్సలెన్సీ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ లయన్. కదిరి వెంకట రమణ రావు హాజరై సంగీత, నాట్య గురువులను, అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న కళాకారులను అభినందించి వారికి 'ఎక్సలెన్సీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు' మెడల్స్ లను, ప్రశంశా పత్రాలను, మోమెంటోలను అందజేశారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించి అందరి ప్రశంసలను అందుకున్న కార్యక్రమ నిర్వాహకురాలు 'రమ్య' కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 'శ్రీ వెంకటేశ్వర మ్యూజిక్ అకాడమీ' వ్యవస్థాపకురాలు, సంగీత గురువు కవిత నేతృత్వంలో శిష్యురాళ్ళు ఎం. వినోద, ఎస్ భవ్య, కె. వేద అలాగే ఇతర కళా సంస్థలకు చెందిన కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, ఫోక్, సంగీతం, వాయిద్యాల ప్రదర్శనలతో విశేషమైన, ప్రతిభను కనబరుస్తూ అందరి హృదయాలను దోచుకున్నారు, శుభాభినందనలను అందుకున్నారు.

# వనపర్తిలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 11 (విజన్ ఆంధ్ర)కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ జన్మదిన వేడుకలను వనపర్తి బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంజయ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటంపల్లి పురుషోత్తం, రామన్నగారి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాషటి శ్రీనివాసులు, మాజీ ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, సీనియర్ నాయకులు కుమారస్వామి, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, అధికార ప్రతినిధి నక్క మహేష్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయికృష్ణ విచారణలో అడ్డంకిగా నిబంధనలు

### సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన ప్రభుత్వం

అమరావతి,జూలై11 సాయికృష్ణ లాకప్ డెత్ కేసు విచారణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కృష్ణలంక మాజీ సీఐ నాగరాజు పోలీస్ కస్టడీపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సిట్ సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సీఐ నాగరాజు కస్టడీ విచారణపై హైకోర్టు విధించిన కఠిన నిబంధనలపై ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. నిందితుడి ట్రాన్సిట్ సమయంలో పూర్తి నిడివి వీడియో రికార్డింగ్ చేయాలన్న షరతును సిట్ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. నిరంతర వీడియో నిఘా వల్ల దర్యాప్తు గోప్యత దెబ్బతినే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. సాయికృష్ణ మృతదేహం అన్వేషణ, సీన్ రికన్‌స్ట్రక్షన్‌కు హైకోర్టు కండీషన్లు అడ్డంకిగా మారాయని పేర్కొంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసింది. నిందితుడిని ఎటువంటి కఠిన షరతులు లేకుండా విచారించేందుకు అనుమతించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది

## బీటెక్-26 విద్యార్థులకు కేఎల్‌హెచ్ క్యాంపస్‌లలో ఘన స్వాగతం



హైదరాబాద్, జూలై 11 (విజన్ ఆంధ్ర) : కేఎల్ డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయానికి చెందిన కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్, కేఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లలో బీటెక్–2026 విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కొనేరు లక్ష్మణ్ హవీష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అజీజ్‌నగర్ క్యాంపస్‌లో టీసీఎస్ ప్రాంతీయ అధిపతి శ్రీకాంత్ సురంపూడి, టెక్ మహీంద్రా హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ డా.రవిచంద్ర జి, వెల్స్ ఫార్గో టెక్నాలజీ డైరెక్టర్ శ్రీనివాస్ అరవాల విద్యార్థులకు పరిశ్రమ అవసరాలు, కెరీర్ నైపుణ్యాలపై మార్గనిర్దేశం చేశారని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించినట్లు చెప్పారు. అజీజ్‌నగర్ ప్రిన్సిపాల్ డా.ఏ.రామకృష్ణ, బాచుపల్లి ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి విశ్వవిద్యాలయ విద్యా విధానం, వసతులు, పరిశోధన, ఉపాధి అవకాశాలపై వివరించారని పేర్కొన్నారు.

## అనారోగ్య బాధితుడికి రూ.5 లక్షల ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి



ఊట్కూర్, జూలై 11 ( విజన్ ఆంధ్ర): ఊట్కూర్ మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన సుతారి గోపాల్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో రాష్ట్ర పాడి పరిశ్రమలు, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శనివారం ఆయన కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఎల్‌ఓసీఅందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం సహాయనిధి, ఎల్‌ఓసీ వంటి పథకాల ద్వారా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి మాజీ సర్పంచ్ చిన్నా సూరయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల చిన్నారి ముక్కులో కాలిపట్టి గజ్జ..

**- చాక చక్యంగా తొలగించిన అలంపూర్ చౌరస్తా ఏరియా ఆసుపత్రి వైద్యులు**



అలంపూర్ జూలై 11 (విజన్ ఆంధ్ర) : ఉండవల్లి మండల గ్రామానికి చెందిన గీత (2) చిన్నారి శుక్రవారం రాత్రి కాలిపట్టితో ఆడుకుంటూ పొరపాటున పట్టికి ఉన్న గజ్జ ముక్కులోకి వెళ్లి ఇరుక్కుంది. దింతో శ్వాసతో ఇబ్బంది పడుతున్న ఆ చిన్నారిని తల్లిదండ్రులు గమనించి అలంపూర్ చౌరస్తాలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్. సందీప్ సిబ్బందితో కలిసి చాకచక్యంగా ఎలాంటి శాస్త్ర చికిత్స లేకుండానే చిన్నారి ముక్కులోంచి వెండి వస్తువు తొలిగించి ప్రాణాలు కాపాడారు. దీంతో చిన్నారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో అలంపూర్ ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సందీప్, ఇతర నర్సింగ్ సిబ్బంది సమయ స్ఫూర్తిని డిసిఎచ్ఎస్. డాక్టర్. రమేష్ చంద్ర , సూపరింటెండెంట్ డాక్టర్ సయ్యద్ పాషా లు అభినందించారు. చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని డాక్టర్ లు తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- మొత్తం దరఖాస్తు ఫారాలు 1485
- బిఎల్ఓలు పోచయ్య, మంజుల
- డిజిటలైజేషన్ అయిన ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలు
- పులుసుమామిడి గ్రామ సర్పంచ్ నారెగూడెం ఇందిరమ్మ, కార్యదర్శి వాసు రాథోడ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11 ( ( విజన్ ఆంధ్ర ) : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ఐఆర్ ) ప్రక్రియలో భాగంగా 1485 మొత్తం దరఖాస్తు ఫారాలు వంద శాతం అందజేశారని పులుసు మామిడి గ్రామం సర్పంచ్ నారెగూడెం ఇందిరమ్మ, కార్యదర్శి వాసు రాథోడ్ అన్నారు. నిన్నటి వరకు 350 ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను బిఎల్ఓలు పోచయ్య, మంజుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారని వారు స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుసుమామిడి గ్రామంలో వారు విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉంటే వారి వివరాలను ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారంలో ఎడమవైపు పూరించాలి న్నారు. అలాగే ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారంలో కింది భాగంలో ఓటరు వివరాలు రాయాలని సూచించారు. 2002 ఓటరు జాబితాలో పేరు లేకపోతే అతని/ ఆమె తల్లి, తండ్రి, నాయనమ్మ / అమ్మమ్మ, తాతయ్యల ఎవరిదో ఒకరి పేరు రాసి వారి వివరాలు రాయాలని స్పష్టం చేశారు. అలాగే ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారంలో కింది భాగంలో ఓటరుకు సంబంధించిన వివరాలు రాయాలని వారు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ దరఖాస్తు నింపే ముందు ఏవైనా అనుమానాలు వస్తే వెంటనే బిఎల్ఓలు పోచయ్య, మంజుల ను కలిసి నివృత్తి చేసుకోవాలని వారు తెలిపారు.

## 33వ వార్డు విఆర్ఓ, మున్సిపల్ ఇంచార్జ్ ఆకస్మిక తనిఖీ

**- హైకోర్టు అడ్వకేట్ దుశెట్టి రవికుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11 ( విజన్ ఆంధ్ర ) : ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ఐఆర్ ) లో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారిణి, మున్సిపల్ ఇన్‌ఛార్జ్ స్వర్ణలత 33వ వార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారని హైకోర్టు అడ్వకేట్ దుశెట్టి రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 33వ వార్డు బి.టి.ఎస్ కాలనీలో జిల్లా రెవెన్యూ అధికారిణి, మున్సిపల్ ఇన్‌ఛార్జ్ స్వర్ణలత పర్యటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. హైకోర్టు అడ్వకేట్ దుశెట్టి రవికుమార్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీలోని క్షేత్రస్థాయి సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా ఎస్ఐఆర్ ఫారమ్‌కు సంబంధించి ప్రజల్లో ఉన్న సందేహాలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా, వాటిని త్వరలోనే నివృత్తి చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రోత్సాహం

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల జూలై 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 2000 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటల సాగును లక్ష్యంగా నిర్ణయించామని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఇటిక్యాల మండలం, బీచుపల్లి వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర నూనే ఉత్పత్తి సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 57 మొక్కలను నాటుకోవచ్చని, ప్రతి మొక్క ధర రూ.193 కాగా ఇందులో రైతులు కేవలం రూ.20 చొప్పున చెల్లిస్తే సరిపోతుంది. తోటల్లో ఐదు హెక్టార్ల వరకు ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్య పరికరాలు ఏర్పాటు చేసుకోవడానికి 90 శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందన్నారు. బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన 1777 మంది రైతులు 7164.72 ఎకరాల్లో ఇప్పటివరకు ఆయిల్ పామ్ తోటలను సాగు చేశారన్నారు. ఇందులో 2014.53 ఎకరాల్లో 349 మంది రైతులకు 4619.64 టన్నుల దిగుబడి రాగా రూ.100267169 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఆయిల్ పామ్ తోటల సాగుకు దరఖాస్తు చేసుకునే రైతుల సాగు భూమి, విద్యుత్ సదుపాయం, నీటి లభ్యతను ముందుగా క్షేత్రస్థాయిలో ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకునే రైతులకు ప్రాధాన్య క్రమంలో క్షేత్ర పరిశీలన పూర్తయ్యాక మొక్కలను అందించడం జరుగుతుందని తెలిపారు. బిందు సేద్య సౌకర్యం ఏర్పాటు చేసుకోవడానికి కూడా దరఖాస్తులు అందజేస్తే పరికరాలను మంజూరు చేస్తారన్నారు. రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తులను పొంది పూరించాక అవసరమైన డాక్యుమెంట్లను జతపరిచి ఇవ్వాలన్నారు. మొక్కల ఖరీదుకు సంబంధించి రైతుల వాటాగా చెల్లించాల్సిన డబ్బులు డిహెచ్ఎస్ఓ గద్వాల. పేరున మాత్రమే డిడి తీసి ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు రాజ్ కుమార్, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి 8977714301, గద్వాల, ధరూర్, మల్దకల్ మండల రైతులు ఉద్యాన అధికారి రాజశేఖర్ 8977714295, అలంపూర్, మానవపాడు, ఉండవెల్లి, వడ్డేపల్లి, ఇటిక్యాల, ఎర్రవల్లి రైతులు ఉద్యాన అధికారి ఇమ్రాన్ 8977714296, ఐజా, గట్టు, కేటీ దొడ్డి, రాజోలి మండలాలకు చెందిన రైతులు సంబంధిత ఉద్యానాధికారి మహేష్ 8977714297 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం




మహబూబ్ నగర్ బ్యూరో , జూలై 11(విజన్ ఆంధ్ర) : భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ–సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం ఐడీఓసి కార్యాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మార్చి–2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా భూ రీ–సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో మొదటి విడతలో 70 గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకోసం శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు వారితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రీ–సర్వేలో పనిచేసే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50 తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం అదనంగా రూ.10 చొప్పున మొత్తం రూ.60 చెల్లిస్తామని, చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. విధుల్లో చేరని సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తులను భూ భారతి ద్వారా పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని, అందుకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై స్పందిస్తూ, మొదటి విడత ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. రెండవ విడతలో గుడిసెల్లో నివసించే వారికి తొలి ప్రాధాన్యతనిస్తూ లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని ఆదేశించారు. అలాగే, పాఠశాల విద్యార్థుల యూనిఫాంలను జూలై 15 లోపు బాలికలకు, జూలై 30 లోపు బాలురకు అందించాలని, ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చూడాలని కోరారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, నవంబర్ లోపు మొదటి విడత రీ–సర్వే పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో భూ రీ–సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏ.డి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 11,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ వేగవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శనివారం అయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్యూమరేషన్ పత్రాలు బి ఎల్ వో లు ఈనెల 8 వరకు 99 శాతం పంపిణీ చేసినట్టు నివేదిక ఇచ్చారని, కానీ దీనిని మళ్లీ ఒకసారి అధికారులు సవరణ చేసుకోవాలని తెలిపారు. ఎన్యూమరేషన్ పత్రాలు బి ఎల్ వో లు ఇచ్చిన తర్వాత ఆ పత్రాలను నింపి, మళ్లీ బి ఎల్ వో లకు ఇచ్చే బాధ్యత ఓటర్ల కు ఉందన్నారు. కానీ 2002 ఓటర్ లిస్టులో ఉన్న లేదా వారి కుటుంబ సభ్యుల ఓటును కనుగొనే ప్రక్రియలో ఓటర్లకు అవగాహన ఉండదని, కావున ఓటర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి,బి ఎల్ వో లు ప్రత్యేక చొరవ తీసుకుని ఎన్యూమరేషన్ పత్రాలను నింపి తిరిగి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎన్యూమరేషన్ పత్రాలను ఇంటింటికీ ఎలా ఇచ్చారో అదే విధంగా తిరిగి తీసుకోవాల్సిన బాధ్యత బి ఎల్ వో లదే అని తెలిపారు. ఈనెల 8 వరకు మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి లో 26.15, లక్షెట్టిపేట 24.82,హాజీపూర్ 22.91, మంచిర్యాల 3.54 , నస్పూర్ 2.89 శాతం మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగి తీసుకున్నారని తెలిపారు. అదేవిధంగా మొత్తం మంచిర్యాల నియోజకవర్గంలో 100 శాతానికి కేవలం 11.89 శాతం మాత్రమే అయిందని, ఇదేవిధంగా కొనసాగితే గడువు పూర్తయ్యే లోపు పూర్తి స్థాయిలో ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తి కాదన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ సర్ ప్రక్రియకు అదనంగా మరికొంత మంది బి ఎల్ వో లను కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలోని ఓటర్ లు ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)కు సహకరించి,ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. గడువు ముగసే నాటికి ప్రతి ఒక్క ఓటరు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి,ఓటు నమోదు చేసుకునే విధంగా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రంగం పై ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు గాదె సత్యం, కార్పొరేటర్లు శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్, నాయకులు అంకం నరేష్, ఎర్రం తిరుపతి, సుబ్బన్న, తోట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల నిలయంగా బాలికల ఆశ్రమ పాఠశాల.

**- సీ పి ఎం జిల్లా కార్యదర్శి మచ్చా స్టినివాసరావు**

జూలూరుపాడు జూలై 12 విజన్ ఆంధ్ర జూలూరుపాడు ఆశ్రమ బాలికల పాఠశాలలో నీళ్ళు లేక అవస్థలు పడుతున్న విద్యార్థినులు. సిపిఎం సర్వేలో వెల్లడైన సమస్యలు. జిల్లా అధికారులు సమస్యలు వెంటనే పరిష్కరించాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్. జూలూరుపాడు:11 జూలై 2026, శనివారం:పడమట నర్సాపురం బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు సిపిఎం బృందం పడమట నర్సాపురం లో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైఫల్యం చెందిందన్నారు. గిరిజన విద్యార్థుల పట్ల , విద్యాలయాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభం అయి నెల రోజులు గడిచినా నోట్ బుక్స్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద నుంచి నోట్ బుక్స్, సభ్యులు దుప్పట్లు కాస్మోటిక్స్ తెచ్చుకునే దుస్థితిలో నేటి ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయన్నారు. నేటి వసతి లేక విద్యార్థినులు అనేక అవస్థలు పడుతుంటే జిల్లా అధికారులకు తెలిసిన పరిష్కరించకపోవడం సిగ్గుచేటు అన్నారు.



నిరుపేద కుటుంబాలకు చెందిన గిరిజనుల పిల్లలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు చోద్యం చూడడం తగునా అని ప్రశ్నించారు. 6,7 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ టెస్ట్ బుక్ నాలుగో తరగతి విద్యార్థులకు తెలుగు టెక్స్ట్ బుక్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. విద్యార్థినులందరికీ యూనిఫాం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు పలమల చంద్రరావు రెడ్డిభోయిన గోవిందు తాటి పద్మ గార్లపాటి వెంకటి బోడాభిమిత్ర జల్లిక రాధాకృష్ణ శాఖ కార్యదర్శిలు ఇల్లంగి సీతారాములు తోలం సరస్వతి మల్లయ్య దానయ్య సామ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఉత్పత్తులపై వినియోగదారుల మొగ్గు



హైదరాబాద్, జూలై 11 (విజన్ ఆంధ్ర) : డైఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ), ఇథిలీన్ గ్లైకాల్(ఈజీ) వంటి విషపూరిత రసాయనాలతో కలుషితమైన దగ్గు సిరప్‌లపై వచ్చిన నివేదికల నేపథ్యంలో వినియోగదారుల్లో భద్రతపై అవగాహన పెరిగిందని వైద్య సుజాత చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో సిరప్‌ల నాణ్యత, భద్రతను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చిందన్నారు. తులసి, ములేఠీ, సొంత్, బనఫ్షా వంటి ఔషధ మూలికలతో తయారయ్యే ఆయుర్వేద దగ్గు సిరప్‌లపై వినియోగదారుల విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. భద్రత, నాణ్యత, ప్రభావశీలతపై పెరుగుతున్న దృష్టి కారణంగా ఆయుర్వేద ఫార్ములేషన్లకు ఆదరణ లభిస్తోందన్నారు. మందులను ఎల్లప్పుడూ విశ్వసనీయ వనరుల నుంచే కొనుగోలు చేసి, లేబుల్‌పై ఉన్న సూచనల ప్రకారం లేదా రిజిస్టర్డ్ వైద్య నిపుణుల సలహాతో మాత్రమే వినియోగించాలని సూచించారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

- ఏడు మంది అరెస్టు, రూ.35,570 నగదు స్వాధీనం
- చట్టపరమైన చర్యల నిమిత్తం కోటపల్లి పోలీసు స్టేషన్ కు అప్పగింత
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11 ( విజన్ ఆంధ్ర ) : జూదం, పేకాట ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. అన్వార్ పాషా ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా కొటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొటపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంపై టాస్క్ ఫోర్స్ బృందం వెంటనే దాడి నిర్వహించింది. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి పేక ముక్కలతో పాటు మొత్తం రూ.35,570 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు ఇతర వస్తువులతో పాటు తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కొటపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. అన్వార్ పాషా తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

### భూ సమస్యల పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

**- మంత్రి పొంగులేటి**




ఆదిలాబాద్, జూలై11 (విజన్ ఆంధ్ర): భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ధరణి స్థానంలో కొత్తగా తీసుకువస్తున్న 'భూ భారతి' చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా భూ రీ–సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం సమీకృత కలెక్టరేట్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భూ భారతి చట్టం విజయవంతం కావడానికి భూ రీ–సర్వే తప్పనిసరని నిపుణులు సూచించారని పేర్కొన్నారు. అందుకోసం తొలి విడతగా ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ–సర్వే చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రక్రియ కోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లతో కలిసి వారు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నక్షాలు లేని ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు ద్వారా 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మరోవైపు, ధరణి కాలం నుండి పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి వీలైనంత త్వరగా నోటీసులు జారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ముడియం శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్డీవో.



కడప,జూలై 11 (విజన్ ఆంధ్ర)వియత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో కడపకు చెందిన ముడియం శ్రీధర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు కడప ఆర్డీవో మురళి. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ ఘటన పట్ల జిల్లా యంత్రాంగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోందని ఆర్డీవో తెలిపారు. శ్రీధర్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను సమీక్షిస్తున్నామని, మృతుడు శ్రీధర్ వాణిజ్య భాగస్వామ్య కంపెనీ యాజమాన్య ప్రతినిధితో కూడా మాట్లాడి సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి, న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలుపుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



ఉండవెల్లి జూలై 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామం నందు కీర్తిశేషులు బోయపల్లి గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం బొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సరస్వతి దేవి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలంపూర్ శాసనసభ్యులు విజయుడు సరస్వతి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్ఞానం అనేది ఎవరు దొంగిలించలేని గొప్ప సంపద. అది పంచుకొనే కొద్దీ పెరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొంకూరు గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ గడువు పొడిగించాలి



నారాయణపేట, జూలై 11 (విజన్ ఆంధ్ర) : ఓటర్ల జాబితా ప్రక్షాళనకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గడువు పొడిగించాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఓటర్లకు సరి అయిన సమాచారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.2002 ఓటరు లిస్ట్ ప్రకారం కుటుంబసభ్యుల వివరాలు 2002 లో ఓటు వేసిన వారు మరియు ఆ తర్వాత ఓటు హక్కు వినియోగించుకున్న వారు ఎన్యూమరేషన్ ఫారాలలో కుటుంబ సభ్యుల వివరాలు వ్రాయుటకు సమాచారం దొరకక ఇబ్బందులు పడుతున్నారు అని పేర్కొన్నారు.బీఎల్ఓ లకు ఈ సమాచారం కోసం ఫోన్ చేస్తే చెప్పడానికి పని వత్తిడి ఉండడం వలన చెప్పలేక పోతున్నారు.అంతే కాకుండా ఈ ఫారాలు నింపుటకు అనేక ఇబ్బందులు వస్తున్నాయి. చాలా మంది ఓటర్లు సర్ ఫారాలు బీఎల్ఓ లకు అందచేయుటకు సమయం పడుతుంది అని అంటున్నారని తెలిపారు.సర్ గడువు ఈ నెల 24 వరకు ఉండడం వలన ఎన్యూమరేషన్ ఫారాలు బిఎల్ఓ లకు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి సర్ ప్రక్రియ గడువు పొడిగించాలని కోరారు.

## జూలై 14 న తపస్ ఆధ్వర్యంలో జరుగు ధర్నా ను విజయవంతం చేయాలి

**- శ్రీనివాస్ శర్మ**



కామారెడ్డి బ్యూరో జులై 11 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు జూలై 14న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు తపస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని జిల్లాలో ఉపాధ్యాయులను కోరారు విధిగా ప్రతి ఉపాధ్యాయుడు హాజరు కావాలన్నారు. శ్రీనివాస్ శర్మ శనివారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పి ఆర్ సి మూడు సంవత్సరాలు దాటిందని, ఒకటో తరీఖు జీతం ఇవ్వని కెసిఆర్ మొదటి దఫా లో 2015 లో 43 శాతం తో రెండవ దఫా లో 30 శాతం తో పిఆర్సి త్వరగా అమలు చేశారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదు సంఘాలు మౌనం తో పాటు ఉపాధ్యాయులను మభ్య పెడుతున్నాయని అన్నారు.ఉద్యమం చేయవద్దు అన్ని చెప్పిస్తాం మెప్పిస్తాం ఒప్పిస్తాం అని అనడం లో ఆంతర్యం ఏమిటి ? కెసిఆర్ హయాంలో 3 డి ఏ లు పెండింగ్ ఉంటే ఇప్పుడు 6 డి ఏ లు పెండింగ్ ఉన్న ఉద్యమాన్ని ఆచరణలో పెట్టకపోవడం వల్ల ఎవరి ప్రయోజనాలకు సంఘాలు సహకారం అందిస్తున్నాయో ఉపాధ్యాయ లోకం ఆలోచించాలని సూచించారు.

## వియత్నాంలో భారతీయ పర్యాటకుల పడవ ప్రమాదం.

**- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిలో తీవ్ర విషాదం**

**- ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో బోల్తాపడిన పర్యాటక పడవ.**


**- ప్రమాదంలో కడప వాసి కూడా ఉన్నట్లు సమాచారం**

**- కడప వాసి కుటుంబ వివరాలకై ప్రయత్నిస్తున్న జిల్లా యంత్రాంగం**

**- సహాయక చర్యలు కొనసాగుతున్నాయని భారత రాయబార కార్యాలయం వెల్లడి**

న్యూఢిల్లీ/వియత్నాం, జూలై 11 (విజన్ ఆంధ్ర) వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో ప్రయాణిస్తున్న వేగ పడవ బోల్తాపడిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పడవలో మొత్తం 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు సిబ్బంది ప్రయాణిస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 15 మంది భారతీయులు మృతి చెందినట్లు సమాచారం. మరో 21 మందిని సురక్షితంగా రక్షించి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల్లో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులే ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీకి చెందిన కొందరు సెల్‌ఫోన్ వ్యాపారులు కూడా మృతి చెందినట్లు సమాచారం. కడపకు చెందిన శ్రీధర్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే బాధితుని కుటుంబ వివరాలను తెలుసుకు నేందుకు కడప జిల్లా యంత్రాంగం ప్రయత్నిస్తోంది. పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ తెలుసుకుంటున్నామని తెలిపింది. బాధిత కుటుంబాలకు సమాచారం, సహాయం అందించేందుకు హో చి మిన్ నగరంలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో, అలాగే హనోయిలో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. సహాయం కోసం సంప్రదించాల్సిన నియంత్రణ కేంద్రాల ఫోన్ నంబర్లు: +84 36 281 7930, +84 91 552 3714, +84 33 452 0414, హనోయి నియంత్రణ కేంద్రం: +84 91 308 9165

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఆరోగ్య, వైద్య శాఖ అధికారులు



గద్వాల జూలై 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 11 జులై 2026 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగ జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్ మై ఆదేశానుసారంతో జిల్లా వైద్య శాఖ అధికారులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బస్తీ దవఖాన నుండి పాత బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగింది.చిన్న కుటుంబం - చింతలేని కుటుంబం, ఒక్కరు ముద్దు - ఇద్దరు హద్దు,హమ్ దో - హమారే దో, పెద్ద కుటుంబం పెద్ద సమస్యలు అనే స్లోగాన్లతో జిల్లా కెంద్రంలో ర్యాలీల ద్వారా సమావేశాల ద్వారా ప్రతిజ్ఞ ద్వార అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జనాభా పెరగడం వలన పర్యావరణానికి వాటిల్లే నష్టాలు ఆహార కొరత, ఆరోగ్య సంక్షోభం వంటి సమస్యలను భవిష్యత్తు తరాలకు వనరులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేయడం జరిగింది. కుటుంబ నియంత్రణ స్త్రీ పురుష సమానత్వం, పునరుత్పత్తి ఆరోగ్యానికి ఇవ్వాల్సిన ప్రాముఖ్యత విద్య, అవగాహన ద్వార జనాభా నియంత్రణ సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఎచ్ఓ, డిప్యూటీ డిఎంఎచ్ఓ. కార్యాలయాల ప్రోగ్రామ్ అదికారులు, సిబ్బందితో పాటు యుపిఎచ్ సి, ఎంసిఎచ్, పిపి-యునిట్, వైద్యాదికారులు, సూపర్వైజర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఏఎన్ఎం.లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నంత పాఠశాలకు పూర్వ విద్యార్థి మహేశ్వర్ రెడ్డి 5 లక్షల విరాళం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల జులై 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వం బాలుర ఉన్నత పాఠశాల లో నందు పాఠశాల పూర్వ విద్యార్థి సంగాల మహేశ్వర్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కొరకు తన వంతుగా ఐదు లక్షల రూపాయలు చెక్కును విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే కి పాఠశాల ప్రిన్సిపాల్, వార్డ్ కౌన్సిలర్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సంగాల మహేశ్వర్ రెడ్డి (సి.ఎ)పాఠశాల పూర్వ విద్యార్థి 5 లక్షల రూపాయల చెక్కును పాఠశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. అదేవిధంగా పాఠశాలలోని బాత్రూం నిర్మాణానికి నా నా వంతు కృషి చేస్తానని తెలపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాలలో ప్రభుత్వ బాలుర పాఠశాల ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాల, ఈ పాఠశాలలోని ఎంతోమంది విద్యార్థులు చదువుకొని ఇప్పుడు ఉన్నత స్థాయిలో వివిధ ప్రభుత్వ రంగాల ఉద్యోగాలలో స్థిరపడ్డారు అని తెలపారు.ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన సంగాల మహేశ్వర్ రెడ్డి( సి ఎ) చార్టెడ్ అకౌంటెంట్ పనిచేస్తున్నారు. తనవంతుగా పాఠశాల అభివృద్ధికి కొరకు 5 లక్షల రూపాయలు ఇచ్చినందుకు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుంది. విద్యార్థులకు విద్యతోపాటు ఇంగ్లీష్ విద్యను , కంప్యూటర్ నైపుణ్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థిని సద్వినియోగం చేసుకొని చేసుకుని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను మంచిగా విని, మంచి ఫలితం వచ్చినప్పుడే ఆ ఉపాధ్యాయుడు ఎంతో సంతోషపడతాడని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాల పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. సంగాల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాది సంగాల గ్రామంలోని సామాన్య నిరుపేద కుటుంబం లో మా తల్లిదండ్రులకు నేను నాలుగో సంతానం అయినా కూడా కష్టపడి మమ్మల్ని చదివించడం జరిగింది. మా గ్రామంలో పాఠశాల చదువుకొని ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ బాలుర చదువుకోవడం జరిగింది. చదువుకోవడం వల్ల నేడు రాష్ట్రంలో సి ఎ చార్టెడ్ అకౌంటెంట్ గా పనిచేయడం జరుగుతుంది. నేను చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని ఆలోచనతో నేడు 5 లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధికి నా వంతుగా ప్రకారం చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడినప్పుడు పాఠశాలలో ఉన్న బాత్రూం సమస్యలు కూడా నా సహచర మిత్రులతో సమాచారాలతో వాటిని కూడా నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్న వయసులోనే చదువుకోవాలి చదువుకోవడం వల్లనే మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థి చిన్నప్పటి నుంచి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకునే విధంగా చదువుకోవడం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదగడానికి సాధ్యమవుతుందని తెలిపారు.భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, కౌన్సిలర్స్ బంగి ప్రియాంక సుదర్శన్, రామలింగేశ్వర కాంబ్లే, చంద్రశేఖర్, జిల్లా సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ నరహరి గౌడ్, పూడూరు కృష్ణ, నాయకులు మహేశ్వర్ రెడ్డి గోవిందు ధర్మనాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చిరు, రిటైర్డ్ ఎంఈఓ, గద్వాల ఎంఈఓ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# రామమందిరంలో చోరీలకు నిరసనగా "వీహెచ్" మౌనదీక్ష

**- సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, ఆది**



మన కొండూరు జూలై 11 విజన్ ఆంధ్ర : అయోధ్య రామమందిరం విరాళాల చోరీ వ్యవహారానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యవహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావి శనివారం మౌన దీక్ష చేపట్టారు. ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో వీహెచ్ మౌన దీక్షకు పూనుకోగా, ఆయన దీక్షకు మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాముడి పేరుతో భక్తుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల విరాళాలు స్వాహా కావడం, భక్తితో ఇచ్చిన కానుకలను దొంగిలించడం వల్ల భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్ని విమర్శించారు. రామనామాన్ని నిత్యం స్మరించే కమలనాథులు రామ మందిరంలో జరిగిన చోరీలపై చోద్యం చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. "రామ మందిరం అనేది కోట్లాది హిందువుల ఆత్మగౌరవానికి, విశ్వాసానికి సంబంధించిన అంశమని, అలాంటి పవిత్ర కార్యక్రమంలో జరిగిన భారీ అవినీతిని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం దాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మతాలకు, విశ్వాసాలకు వ్యతిరేకం కాదని, మతం పేరుతో జరిగే దోపిడీని, మోసాన్ని కాంగ్రెస్ పార్టీ సహించబోదని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. రాముడి పేరును రాజకీయాలకు, దోపిడీకి ఉపయోగించడం కమలనాథులకు క్షంతవ్యం కాదని ఆయన పేర్కొన్నారు. కేంద్రం వెంటనే స్పందించి విరాళాల లెక్కలను బహిర్గతం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాముడు సత్యానికి, ధర్మానికి ప్రతీక అని, ఆయన పేరుతో అక్రమాలు చేస్తే ప్రజలు సహించరని స్పష్టం చేశారు.. ఈ దీక్ష ద్వారా కేంద్రానికి కనువిప్పు కలిగించాలన్నదే తమ ఉద్దేశం" అని అన్నారు. కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రమైనదిగా భావించే అయోధ్య రామమందిరంలో నిధుల చౌర్యం వ్యవహారం భక్తులను కలవరపర్చిందన్నారు. ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరదించుతూ 2024 జనవరిలో అయోధ్య రామమందిరం ప్రారంభం కాగా, కేవలం రెండున్నర ఏళ్లలోనే ఈ విధమైన ఘటనలు చోటుచేసుకోవడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. దోషులకు శిక్ష పడాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు పుట్కూరి వెంకటరమణారెడ్డి, గడ్డం నర్సయ్య, అలువాల కోటి, పసుల వెంకటి,తోపాటు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- భూ భారతి విజయవంతఅమలుకు భూ రీ-సర్వేనే కీలకం**



కామారెడ్డి బ్యూరో జులై 11(విజన్ఆంధ్ర) : మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలని రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ వి.విక్టర్, ఆర్ డి ఓ. ఎన్ వై గిరి, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని తెలిపినారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, లీగల్ సమస్యలను పరిష్కరించి నాము.దరఖాస్తుల తిరస్కరణలకు గల కారణాలను తెలియజేయాలని, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం, ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని, అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు.

ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి 2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల ఏకరూప దుస్తులన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల పాలవుతున్న ఆవులు

**- రోడ్డున పడ్డ బీద కుటుంబం**

**- న్యాయం చేయాలంటూ బాధితుల ఆవేదన**

**- ఇప్పటికే 5 సార్లు ఆవులను ఎత్తుకెళ్లిన దొంగలు**

**- గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ గ్రామస్థుల ఆందోళన**

**- పోలీస్ పెట్రోలింగ్ రోజు చేయాలనీ కోరుతున్న బాధితులు**



రంగారెడ్డి బ్యూరో, జూలై10(విజన్ ఆంధ్ర ): కుటుంబ జీవనం కొరకు లక్షలు అప్పుచేసి తెచ్చుకున్న ఆవులను దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన గ్రామం లో కలకలం రేపుతుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం దూస్కల్ గ్రామం లో దొంగల బెడదా ఎక్కువతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయానికి వస్తే దూస్కల్ గ్రామానికి చెందిన ఇటమోని శ్రీశైలం అనే రైతుకు చెందిన ఆవులను నిన్న రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుటుంబానికి జీవనదారమైన జీవాలను ఎత్తుకెళ్లడం తో తమ కుటుంబం రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది గ్రామం లో 5 వ సారి అని ఇంతకుముందు కూడా నలుగురి రైతుల ఆవులను దొంగలు ఎత్తుకెళ్లారని తెలిపారు. ఇప్పటికే గ్రామం లో మొత్తం 15 ఆవులు దొంగతనానికి గురి అయ్యాయని అన్నారు. ఇంతకు ముందు గ్రామం లో పోలీస్ పెట్రోలింగ్ బండి తిరిగేదని ఈ మధ్యన పెట్రోలింగ్ వాహనం రావడం లేదని గ్రామస్తులు, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పెట్రోలింగ్ వాహనం గ్రామం లో తిరిగితే దొంగతనాలు జరిగే అవకాశం తగ్గుతుందని తెలిపారు.మాకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించి న్యాయం చేయాలనీ బాధితులు కోరుతున్నారు. గ్రామం లో సీసీ కెమెరాలు కూడా లేవని గ్రామ సర్పంచ్ కు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదని ఇప్పటికైనా గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. ఇందులో ఇటమోని చందు, చాకలి శేఖర్, ఇటమోని మల్లేష్, ఇటమోని మధుప్రియ, ఘనపురం నర్సింహా, కల్లేపల్లి శ్రీనివాస్, కల్లేపల్లి రవి, అల్లం సిద్దు తదితరులు ఉన్నారు.

# రైతన్నకు అండగా రైతు భరోసా.. జిల్లాలో రూ.318.42 కోట్ల నిధుల జమ




కొత్తగూడెం బ్యూరో, జూలై 12(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద జిల్లాలో అర్హులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సాగు పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం విడతల వారీగా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,78,828 మంది రైతుల ఖాతాల్లో రూ.318.42 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకింగ్ శాఖల సమన్వయంతో పారదర్శకంగా, వేగవంతంగా నిధుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు భరోసా, రైతు బీమా, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, సాగునీటి సౌకర్యాల కల్పన వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా సాగు పెట్టుబడికి ఆర్థిక భరోసా కల్పించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో జమయ్యే నిధులను బ్యాంకులు ఎట్టి పరిస్థితుల్లోనూ రుణ బకాయిలు, సేవా ఛార్జీలు లేదా ఇతర బకాయిల పేరుతో నిలుపుదల చేయడం, డెబిట్ చేయడం లేదా సర్దుబాటు చేయరాదని జిల్లా కలెక్టర్ అంకిత్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జమ చేసిన మొత్తం రైతులకు పూర్తిగా అందేలా అన్ని బ్యాంకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి అనధికారిక కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు....



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై11,(విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం, పేదల గృహ నిర్మాణం వంటి అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కె.హరిత,ఎమ్మెల్యే కోవ లక్ష్మి, శాసనమండలి సభ్యులు దండే విఠల్ జిల్లా ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ, వాంకిడి మండలం కోమటిగూడ గ్రామాలలో 20 లక్షల రూపాయల చొప్పున నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించడం జరిగిందని, ఈ భవనాల ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామపంచాయతీలు గ్రామాల అభివృద్ధికి కేంద్రబిందువులుగా మారాలని, ప్రజలకు అవసరమైన సేవలు పారదర్శకంగా అందించాలని అధికారులను ఆదేశించారు. కెరమెరి మండలం ధనోరా గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలతో పాటు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కెరమెరి మండలం సుర్దాపూర్ గ్రామానికి చెందిన పోడు రైతులు తాతముత్తాతల కాలం నుంచి తాము సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, సాగు భూములలోకి వెళ్లకుండా పోలీసుల ద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందిస్తూ 2005 సంవత్సరానికి ముందు నుంచి సాగు చేస్తున్న పాత పోడు భూముల విషయంలో రైతులను ఎట్టి పరిస్థితులలోనూ ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. అదే సమయంలో కొత్తగా అటవీ భూములను ఆక్రమిస్తూ పోడు సాగు చేయకూడదని, పోడు భూములకు సంబంధించిన అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని చట్టాలకు సంబంధించినదని, గిరిజనేతర రైతుల సంబంధిత సమస్యలపై అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుర్దాపూర్ గ్రామ రైతుల భూ సమస్యపై జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, చట్టపరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించి సాగుకు అనుకూలమైన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని తెలిపారు. భూములు, ఆస్తులు శాశ్వతం కావని, పిల్లలే మనకు నిజమైన ఆస్తిఅని, వారిని బాగా చదివించి ఉన్నత స్థానాలలో నిలబెట్టడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. విద్య ద్వారానే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, మహిళల సాధికారత, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈ కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్ఐటీ వరంగల్‌ను సందర్శించిన తైవాన్ ప్రొఫెసర్లు..

- కార్బన్ డైఆక్సైడ్, వ్యర్థాల నుంచి స్వచ్ఛ ఇంధన తయారీపై పరిశోధన



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 11 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్‌ను తైవాన్‌లోని నేషనల్ తైవాన్ యూనివర్సిటీ (ఎన్‌టీయూ) ప్రొఫెసర్లు ప్రొ. షు-యువాన్ పాన్, ప్రొ. చెంగ్-చున్ హీ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొ. షు-యువాన్ పాన్, ప్రొ. చెంగ్-చున్ హీ ఎన్ఐటీ వరంగల్ అధ్యాపకులు, పరిశోధకులతో సమావేశమయ్యారు. కార్బన్ డైఆక్సైడ్ (జూఇ)ను సంగ్రహించి ఉపయోగకరమైన ఇంధనంగా మార్చే నూతన సాంకేతికతలపై చర్చించారు. ఈ పరిశోధనలు పరిశ్రమల నుంచి వెలువడే కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు స్వచ్ఛ ఇంధన పరిష్కారాల అభివృద్ధికి దోహదపడనున్నాయి. అలాగే, ఆహార వ్యర్థాలను బయోమీథేన్‌గా మార్చే తైవాన్ అనుభవాలను ప్రొఫెసర్లు వివరించారు. బయోమీథేన్ ఒక పునరుత్పాదక ఇంధనం. ఇటువంటి సాంకేతికతల ద్వారా ఆహార వ్యర్థాలను తగ్గించడం, వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడం, సమాజానికి స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జూలై 3 నుంచి 9 వరకు "జూఇ టు ఫ్యూయల్స్" పేరుతో ఏడు రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను ఎన్ఐటీ వరంగల్ నిర్వహించింది. దేశంలోని వివిధ సంస్థలకు చెందిన సుమారు 50 మంది అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని ఆధునిక స్వచ్ఛ ఇంధన సాంకేతికతలపై అవగాహన పొందారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొ. బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, కాలుష్యం, పెరుగుతున్న స్వచ్ఛ ఇంధన అవసరాలు వంటి ప్రధాన సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో అంతర్జాతీయ సహకారం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొ. లీలా మనోహర్ ఏశాల, ప్రొ. రాజేష్‌ఖన్నా గడ్డం సమన్వయం చేశారు.

# రేవంత్ రెడ్డి సిగ్గు తెచ్చుకో తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లిస్తున్నావ్..

- మా నాయకులను విమర్శించడం మానుకొని కన్నెపల్లి ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్



సూర్యాపేట జూలై 11:(విజన్ ఆంధ్ర) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గు తెచ్చుకో తెలంగాణ రైతాంగాన్ని ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లిస్తున్నావ్ వచ్చే ఎన్నికల్లో 117 కాదు కదా ఉత్త 17 కూడా గెలవలేవని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించడం పట్ల శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించారు. ఏదైనా సభ జరిగితే మీరు చేసింది చేయాల్సింది ఇచ్చిన హామీలు అమలు చేసినవి అమలు చేయాల్సినవి చెప్పాలి తప్ప సీఎం స్థాయిని మరచి బజారు వ్యక్తిగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అసలు కానే కానీ డీలిమిటేషన్లో 185 స్థానాలు అవుతాయంటూ అందులో తామే 119 గెలుస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీ దొంగ తెలివితేటలు ప్రజలకు అర్థమయ్యాయని వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో నువ్వు పడుతున్న ఫ్రస్టేషన్ ప్రజలు గమనిస్తున్నారని ఇప్పుడు ఎన్నికలు పెట్టిన కేసీఆర్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ను ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఆంధ్రకు 100 టీఎంసీల నీళ్లు మలిపావని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ఆన్ చేసి రెండు మూడు టీఎంసీల వరకు నీటిని లిఫ్ట్ చేసి గండమల్ల వరకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్న కేసీఆర్ కు పేరు వస్తుందని మొండివైఖరితో కన్నెపల్లి పంప్ హౌస్ ను ఆన్ చేయడం లేదన్నారు. మేడిగడ్డకు నీళ్లు వస్తే రామాలయంతో పాటు లక్ష ఎకరాలు మునిగిపోతుందని చెప్పడం తగదన్నారు. ఇప్పటికే ఆంధ్ర వాళ్ళు 27 క్యూసెక్కుల నీరు పోలవరం కు మళ్ళించి దాని ద్వారా ప్రకాశం బ్యారజీ నింపి కాలువల్లో నీళ్లు తీసుకుపోతుంటే కండ్లు మూసుకున్నావని అన్నారు. హైదరాబాదులో ఫ్యూచర్ సిటీ పేరుతో నువ్వు నీ మంత్రులు భూముల దోపకం చేస్తూ సంపాదించి రాహుల్ గాంధీకి పంపుడు తప్ప ప్రజల కోసం చేసింది ఏమి లేదన్నారు. ఇక్కడ నీకే దిక్కులేదు అక్కడ రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. పరిపాలన చేతకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ వ్యాఖ్యలు చేస్తూ కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు జగదీశ్ రెడ్డి లను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవుళ్ళ మీద ఒట్టు వేయడం పరిపాటిగా మారిందని ఆయన ఒట్టివేయని దేవుడు ఉన్నాడా అని ప్రశ్నించారు. భద్రాచలం రాములోరి మీద గతంలోనే రేవంత్ రెడ్డి ఓటు వేసినాడని తెలంగాణలో 117 కాదు ఉత్త 17 కూడా గెలవలేదని అన్నారు. వ్యక్తులను విమర్శించడం రాజకీయం కాదని ఆంధ్రలో రెండు మూడు పంటలకు నీళ్లు తీసుకుపోతుంటే తెలంగాణలో రైతులకు ఎందుకు నీళ్లు ఇవ్వకుండా ఎండబెడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలలో ఒక్క హామీ కూడా అమలు చేయని అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కన్నెపలి పంపు హౌస్ ను ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వవచ్చని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పినప్పటికీ నీళ్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడన్నారు. రేవంత్ రెడ్డి రోజులు లెక్కపెట్టుకో నీ ప్రెస్ స్టేషన్ చుస్తే రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ సీఎం కావడం ఖాయమని తెలంగాణకు మంచి రోజులు వస్తాయని అర్థమవుతుందన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణలో దేవుడి లాంటి కెసిఆర్ ను వదులుకొని రేవంత్ రెడ్డిని ఎందుకు గెలిపించామా అని ప్రజలంతా బాధపడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఎప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులను తిట్టడమే పనిగా పెట్టుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేసాడన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా రైతులకు నీళ్లు ఇస్తే భద్రాచలం మునుగుతుందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు అన్ని వర్గాల వారికి హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ అమలు చేయలేని అసమర్థుడివి అన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలు స్వర్ణ యుగాన్ని చూస్తే మూడేళ్ల నీ పాలనలో ప్రజలు గోస అనుభవిస్తున్నారన్నారు. మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం మాట్లాడుతూ నిన్న ఖమ్మంలో జరిగిన రేవంత్ రెడ్డి సభ పిచ్చోడితో తిరునాళ్లకు పోయినట్టు ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొంగ నీ కేసు బయట పడేసుకునేందుకు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుని ఆంధ్రకు నీళ్లు ఇస్తూ తెలంగాణను ఎండబెడుతున్నావన్నారు. ఇప్పటికైనా కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీరిచ్చి తెలంగాణ రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో నీ కొడంగల్ లో కూడా నువ్వు గెలవలేవని గుర్తు పెట్టుకోవాలన్నారు. పదేళ్లపాటు తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షించి పాలన సాగించి ప్రపంచానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దిన మా నాయకులను మరోసారి నోటికొచ్చినట్లు మాట్లాడితే తెలంగాణలో నీ ప్రతి పర్యటనను అడ్డుకుంటామని ప్రజాక్షేత్రంలో నిన్ను దోషిగా నిలబెట్టి వెంటాడి తన్ని తరుముతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బండారు రాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన PDS బియ్యం స్వాధీనం ఒకరిపై కేసు నమోదు



భూపాలపల్లి జిల్లా : 11జూలై (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసు బృందం చేపట్టిన ప్రత్యేక తనిఖీలలో మొగుళ్లపల్లి మండలం అకినపల్లి గ్రామానికి చెందిన గౌరీశెట్టి కృష్ణమూర్తి (తండ్రి: వెంకటరాజం) అనే వ్యక్తి, కిరాణా దుకాణం నిర్వహిస్తూ అక్రమంగా సుమారు 6 నుండి 7 క్వింటాళ్ల పీడీఎస్ (రాణా) బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించారు. సీసీఎస్ బృందం దాడి నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితుడిని, స్వాధీనం చేసిన బియ్యంతో పాటు మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి: ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు అందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరం. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులకు తెలియజేయాలని కోరుతున్నాము.

# భూ రీ-సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- మంత్రి పొంగులేటి




కొత్తగూడెం బ్యూరో, జూలై 11(విజన్ ఆంధ్ర): భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలుకావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై శనివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వే కీలకమని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పనుల్లో శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, వారికి ఎకరానికి రూ.60 చొప్పున పారితోషికం చెల్లిస్తామని తెలిపారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువు విధించి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. అలాగే సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల యూనిఫాంల పంపిణీపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో భూ రీ-సర్వే పురోగతిని మంత్రికి వివరించారు. అక్కినేపల్లి, గుండాల, పెద్దవేంకటాపురం, శుభంపేట గ్రామాల్లో సర్వే పనులు కొనసాగుతున్నాయని, మాదారం గ్రామంలో సోమవారం నుంచి రీ-సర్వే ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 17 గ్రామాల్లో రీ-సర్వే నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేశామని, తొలి దశలో 14 గ్రామాల్లో సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 206 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉండగా, 56 మందిని జిల్లాకు కేటాయించారని, వారిలో 16 మంది ఇప్పటికే విధుల్లో చేరి సర్వే పనులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ల్యాండ్ సర్వే అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి ఆర్థిక సహకారం..



సూర్యాపేట జూలై 11:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన నివాసంలో పెన్‌పహాడ్ మండలం మేఘ్య తండా గ్రామ పంచాయతీ లో గంగలి తండా లో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి రూ.50 వేల ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే కేంద్రాలని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి అవసరాలు, సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతతో కృషి చేస్తానని తెలిపారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా నిరంతరం సహకారం అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం మేఘ్య తండా సర్పంచ్ భూక్య రాజు నాయక్ మాట్లాడుతూ, మార్చి 25న దేవాలయ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈరోజు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేవాలయ నిర్మాణానికి ఆయన అందించిన సహకారానికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పటేల్ రమేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, తండు శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల మధు, ధర్మ నాయక్, ఉపసర్పంచ్ మాలోతు వరలక్ష్మి వెంకన్న, సిద్దు, శోభన్, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత అభినందనీయం..



సూర్యాపేట జూలై 11:(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమణ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎన్నారై ఉప్పల కిరణ్, షీలా వీరేంద్ర సిన్హా తమ సొంత నిధులతో రూ.3 లక్షల వ్యయంతో పాఠశాలలో ఆధునిక టాయిలెట్లను నిర్మించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమణ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాన్ని గుర్తించి ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా తమ సొంత నిధులతో టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని దాతలు, ప్రవాస భారతీయులు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. విద్యతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం పెరగడంతో విద్యార్థులకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ సహాయం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల తరఫున ఉప్పల కిరణ్, షీలా వీరేంద్ర సిన్హా లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. వారి సేవా భావాన్ని కొనియాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికావడంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కవిత, ప్రతాప్, ఎం. రంగారావు, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వరలక్ష్మి, జయప్రకాష్, ఎం. శ్రీనివాస్, రత్నాకర్, ఎన్. వెంకట్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు ఘన సన్మానం



నారాయణపేట, జూలై 11( విజన్ ఆంధ్ర) : నారాయణపేట పట్టణంలో చేనేత సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింత వెంకటయ్యకు ఘనంగా సన్మానించారు. శనివారం మూడో వార్డులోని కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ఇంట్లో చింత వెంకటయ్య కు శాలువా పూలమాలలతో సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నారాయణమ్మ మాట్లాడుతూ నిరుపేద చేనేత కార్మిక సమస్యలపై ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ చేనేత కార్మికులను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా గతంలో కూడా చేనేత కార్మికుల అభివృద్ధి కోసం చేనేత సొసైటీలో ఎన్నో పదవులు పొందిన కూడా కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కార్మికులకు ఎలాంటి సమస్యలైనా పరిష్కరించే దిశగా ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో డిసిసి వైస్ చైర్మన్గా పనిచేసిన సమయంలో కూడా చేనేత కార్మికుల కోసమే పోరాటం చేశారని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింత వెంకటయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించినందుకు చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం నుండి కార్మికులకు వచ్చే సంక్షేమ పథకాలను అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత కార్మిక సంఘం నాయకుడు కెశీ చి నారాయణ, మాజీ కౌన్సిలర్ గురు లింగప్ప, పళ్ళ వెంకట్ రాములు, జంగిటి వెంకటేష్, జింగిటి రవికుమార్ అట్టు, రాజు, జింగిటి మల్లేష్, కాకర్ల భీమయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి జైలు నుంచి విడుదలైన బండి భగీరథ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధిజూలై 10, తెలంగాణ అన్ని చానల్లో అన్ని పేపర్లు వరుసగా కథనాలు రాసిన కథనాలకు కాస్త ఊరటనిచ్చిందని చెప్పుకోవచ్చుచర్లపల్లి జైలు నుంచి విడుదలైన బండి భగీరథ్ తెలంగాణ : పోక్సో (గూాజుూా) కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు రాష్ట్ర హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీనితో గత 42 రోజులకు పైగా జైలులోనే ఉన్న ఆయన, ప్రక్రియలన్నీ పూర్తి కావడంతో చర్లపల్లి జైలు నుండి విడుదలయ్యారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లక్ష రూపాయల పూచీకత్తు, ఇద్దరు వ్యక్తుల (ష్యూరిటీలు) హామీతో భగీరథ్‌కు ఈ బెయిల్ లభించింది. జైలు నుండి ఆయనను వారి తరపు న్యాయవాది తీసుకెళ్లారు..

## ఈ నెల 17న హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశాన్ని విజయవంతం చేద్దాం.



భూపాలపల్లి జిల్లా 11 జూలై ((విజన్ ఆంధ్ర) : ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ :- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 9 సంవత్సరాల పోరాట ఫలితంగా ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ పథకాల అమలు కొరకు ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురు ఉన్న అమరవీరుల స్తూపం లోని అమర జ్యోతి ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కే కేశవరావు అధ్యక్షతన వరంగల్,నల్గొండ, ఖమ్మం జిల్లాల ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు మరియు ఉద్యమాసంఘాల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తారు. కావున తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు,ఉద్యమ సంఘాల నాయకులు, ఉద్యమకారులు తమ యొక్క సలహాలు, సూచనలు,సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను కమిటీకి అందచేయగలరు.

## భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షునిగా తొడుపునూరి వెంకటేశం



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి జూలై 11: భారతీయ జనతా పార్టీ సిద్దిపేటజిల్లా ఉపాధ్యక్షునిగా తనను నియమించినందుకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీ బైరి శంకర్ ముదిరాజ్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ తోడుపునూరి వెంకటేశం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని జీవితాంతం నిలబెట్టుకుంటానని, పార్టీ సిద్ధాంతాలకు అంకితభావంతో పనిచేస్తూ సిద్దిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తానని పేర్కొన్నారు. ప్రతికార్యకర్తకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని, పార్టీ అప్పగించిన బాధ్యతనుసమర్థవంతంగా నిర్వహిస్తూప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేందుకు శక్తివంచన లేకుండా శ్రమిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులందరికీ మరోసారి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన ఇన్‌చార్జి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 11 ( విజన్ ఆంధ్ర ) : ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 60వ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఓటరు సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ 60 వ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డివిజన్ అధ్యక్షులు పున్నం తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగ టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు, సవరణ కేంద్రాన్ని సందర్శించిన ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఓటు సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిచేయడం, పేర్లు చేర్పించడం, చిరునామా మార్పులు, ఇతర సవరణలపై కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లకు నాయకులకు సూచనలు చేశారు.అలాగే బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నవీన్ కమల్ సాజిద్ కార్యకర్తలు, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు మరియు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జులై 14 న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్....

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు**
**- జూనియర్ కళాశాలల నుండి యూనివర్సిటీ స్థాయి వరకు అన్ని రకాల కళాశాలల బంద్ కు పిలుపు...**
**- లక్షల మంది విద్యార్థులకు విద్యాప్రదాయిని అయిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వ కుట్ర..**
**- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 11 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ , ఎస్టి ,బీసీ , ఈ బి సి విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలని,తద్వారా వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజిక ఉన్నతంగా నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపన్నుతున్నదని,ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో జూలై 14వ తేదీన రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ"రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని,4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని,మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా,గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు. ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని,బడ్జెట్ కాలేజీలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు.రీయింబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు.రీయింబర్స్



మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు.పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసన ఏబీవీపీ ఆధ్వర్యంలో జూలై 14 తేదీన నిర్వహించబోయే రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ ను విద్యార్థులు, తల్లిదండ్రులు,మేధావులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ మదూరి. సందీప్ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూపల్లి దీపిక, విభాగ్ కన్వీనర్ ఆరిపెల్లి సుజిత్, జిల్లా కన్వీనర్ బెల్లం.కార్తీక్, స్టేట్ హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్, గుగులోత్.నవీన్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్ష పదవి నియామకానికి కృతజ్ఞతలు

**-ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తా - చంటి ప్రభు**



సంగారెడ్డిబ్యూరో, జూలై 11(విజన్ ఆంధ్ర ) : భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, రఘునందన్ రావు,మాజీ ఎంపీ బీబీ పటేల్ , ఎమ్మెల్సీ అంజి రెడ్డి కి జిల్లా నాయకత్వానికి సీనియర్ నాయకులకు చంటి ప్రభు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని చంటి ప్రభు పేర్కొన్నారు. దళితుల సంక్షేమం, సామాజిక న్యాయం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు దళిత మోర్చాను మరింత బలోపేతం చేసి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. భారత్ మాతాకీ జై, వందే మాతరం వంటి దేశభక్తి నినాదాలు ప్రతి భారతీయుడి గుండెల్లో మారుమోగాలని అన్నారు. దేశ సమైక్యత, జాతీయతకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, వారి సంక్షేమం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, దళితుల సాధికారత, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని చంటి ప్రభు పేర్కొన్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రతి కార్యకర్తను కలుపుకొని ప్రజల్లో పనిచేస్తానని తెలిపారు. దళిత సోదరులకు భారతీయ జనతా పార్టీ గూర్చి పోహాలు సృష్టిస్తున్నారని అది తప్పని ఆయన అన్నారు. దళితుల అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జగదీష్ పటేల్, ముత్తిరెడ్డి గారి నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జయంత్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, ఎస్సీ మోర్చా సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు మన్నే రవీందర్, బసవరాజ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు పవన్ ముదిరాజ్, కార్పోల్ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, వినోద్ కుమార్ గౌడ్, రామ గౌడ్, సాయి, సత్యనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### టి ఆర్ హ్యూమన్ రైట్స్ & యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం



కొత్తగూడెం బ్యూరో జూలై 12(విజన్ ఆంధ్ర) : టి ఆర్ హ్యూమన్ రైట్స్ & యాంటీ కరప్షన్ అసోసియేషన్ వ్యవస్థాపకులు & చైర్మన్ మత్యరాజు , బోర్డు ఆఫ్ డైరెక్టర్లు రావులపల్లి తిరుపతి రావు , సన్నీ బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు మండల స్థాయి సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కడియం సీతా కుమారి , రాష్ట్ర జనరల్ సెక్రటరీ అత్తుల రమాదేవి , జిల్లా చైర్మన్ వీర రవళి , జిల్లా జాయింట్ సెక్రటరీ బర్ల విమల , సుజాతనగర్ మండల చైర్మన్ మంద లత , మొలకలపల్లి మండల చైర్మన్ కుసం చెట్టమ్మ , జూలూరుపాడు మండల చైర్మన్ గుమ్మడి మహేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కొత్తగా గుర్తింపు కార్డులు పొందిన సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నేషనల్ ఉమెన్ వింగ్ చైర్మన్ రెంటపల్లి మాధవి లత , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజ్యలక్ష్మి , సౌత్ ఇండియా సెక్రటరీ జయలక్ష్మి నాగమణి , తెలంగాణ స్టేట్ ప్రతినిధి సావిత్రమ్మ , స్టేట్ సెక్రటరీ మహేష్ , జిల్లా చైర్మన్ సతీష్ లు కార్యక్రమం విజయవంతం కావడంలో అందించిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం సహించేది లేదు

**- జూలై 14లోపు 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి**
**- తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**
**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 11 ( విజన్ ఆంధ్ర ) : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్పష్టం చేశారు.శనివారం హనుమకొండ పట్టణంలోని గాంధీనగర్, అశోక్ కాలనీ, గోకుల్ నగర్, లష్కర్ సింగారం, లష్కర్ బజార్ తదితర ప్రాంతాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ నమోదు ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) మాట్లాడిన కలెక్టర్, ఫారముల స్వీకరణ, వాటి డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ వివరాలను స్వయంగా పరిశీలించారు. లష్కర్ బజార్ పరిధిలో డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సంబంధిత బీఎల్ఓను మందలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ నెల 14వ తేదీలోపు ఎస్ఐఆర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు అందిన దరఖాస్తులను అదే రోజు డిజిటలైజ్ చేసి పెండింగ్ లేకుండా చూడాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని సూచించారు.డిజిటలైజేషన్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి ప్రతిరోజూ సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, ఐకేపీ ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, రిసోర్స్ పర్సన్ల సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత సిబ్బంది బీఎల్ఓలకు పూర్తిస్థాయిలో సహకరించి ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు ఓటు హక్కును కోల్పోకూడదని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి, వారి దరఖాస్తులను సకాలంలో స్వీకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయడం మనందరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. నేడు, రేపు (ఆదివారం) ప్రత్యేక కార్యాచరణతో అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు ఓటును కోల్పోవద్దు.. సర్ ప్రక్రియపై నిర్లక్ష్యం వీడాలి..

**- సర్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన మల్దకల్ తహసిల్దార్ ఝాన్సీ రాణి**



మల్దకల్ జులై 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని నీలిపల్లి గ్రామంలో తహసిల్దార్ ఝాన్సీ రాణి శనివారం క్షేత్రస్థాయిలో సర్ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2026 ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయా పోలింగ్ కేంద్రాల వార్డులలో విధులు నిర్వర్తిస్తున్న బిఎల్ ఓ. ల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని బిఎల్ఓలు బిఎల్ ఎలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతంగా గడువులోగా పూర్తిచేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం తమ సొంత ఊరిలో అందుబాటులో లేని వారు ఇటీవల ఇల్లు మారిన కుటుంబాలు లేదా ఓటర్ లిస్ట్ లో పేరు లేదని ఆందోళన చెందుతున్న అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకునేవిధంగా అవసరమైన మేరకు చర్యలు తీసుకొని తగిన సమాచారాన్నిఅందించి అలాంటి వారిని గుర్తించి పూర్తి వివరాలతో ఆన్లైన్ లో ఎన్యుమరేషన్ చేయాలని తెలిపారు. సర్ ప్రక్రియపై ప్రజలు నిర్లక్ష్యం వీడాలని అర్హులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు కోల్పోద్దని ఈ ప్రక్రియపై అవగాహన కలిగి తమ ఓటును కాపాడుకోవాలని, వెంటనే ఆన్ లైన్ ఎన్యుమరేషన్ లో భాగస్వాములు కావాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు నమోదవుతున్న వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ కరీం, జిపిఓలు,బిఎల్ ఓ , బి ఎల్ ఏ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అర్హులైన దంపతులకు అవగాహన కలిగించాలి

**- డాక్టర్ ఏ .అప్పయ్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 11 ( విజన్ ఆంధ్ర ) : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమ కొండ నుండి జనాభా ర్యాలీ, మానవహారం నిర్వహించిన అనంతరం సమావేశ మందిరంలో డాక్టర్ మంజుల ఆర్ ఎం ఓ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి డాక్టర్ ఏ .అప్పయ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏ.అప్పయ్య మాట్లాడుతూ ప్రపంచ జనాభా 830 కోట్లు ఉండగా అందులో 147 కోట్ల జనాభాతో మన భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానం లో ఉన్నామని, ఈ సంవత్సరం నినాదం "పిల్లల మధ్య సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యకరంగా మరియు నైపుణ్యంగా ఉంటాయి " కి అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇతర ప్రభుత్వ విభాగాల వారితో సమన్వయంతో పని చేస్తూ బాల్య వివాహాల నియంత్రణ, శారీరకంగా మరియు మానసికంగా సంసిద్ధంగా ఉన్నప్పుడే గర్భధారణ గురించి ఆలోచించడం, కొత్తగా పెళ్లయిన దంపతులకు అలాగే మొదటి సంతానం కలిగి ఉన్న దంపతులకు కాన్పుల మధ్య 2-3 సంవత్సరముల వ్యవధి గురించి అందుకోసం అందుబాటులో ఉన్న వివిధ పద్ధతులను అవగాహన కలిగించాలని అనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సగటు సంతానోత్పత్తి రేటు కూడా 1.6 కు చేరుకున్నామని, చాలామంది దంపతులు ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలకు పరిమితం అవుతున్నారని వారికి పూర్తి ఆరోగ్య రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనందరికీ ఉందన్నారు. ప్రసూతి ఆస్పత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ మంజుల మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో యుక్త వయసులో పిల్లల నుండి వివాహితులకు గర్భిణీ స్త్రీలకు, అన్ని రకములైన కౌన్సిలింగ్ , పరీక్షలు ,ప్రసవం, ప్రసవానంతర సేవలు మరియు తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రసవం అయిన తరువాత ఆసుపత్రిలో ఉన్నప్పుడే పి పి ఐయూసీడీని కాన్పుల మధ్య వ్యవధి కొరకు అమర్చే వీలు ఉందన్నారు. డాక్టర్ లక్ష్మీరెడ్డి మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా తాత్కాలిక పద్ధతుల గురించి కౌన్సిలింగ్ విధానం గురించి వివరించారు. అనంతరం కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించిన మౌనిక మహేష్ దంపతులను సన్మానించి వెయ్యి రూపాయల నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది. ట్యూబెక్టమీ ఆపరేషన్లు అధికంగా నిర్వహిస్తున్న డాక్టర్ ఎం . లక్ష్మి రెడ్డి ని ,అలాగే తాత్కాలిక పద్ధతుల వినియోగంలో ప్రగతిని సాధించిన గోపాలపూర్ పీహెచ్సీ డాక్టర్ విజేందర్రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ సతీష్ కుమార్ లను మరియు సత్కరించి మెమెంటో ప్రధానం చేయడం జరిగింది .ఈ సమావేశంలో ,అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా,వైద్యాధికారి డాక్టర్ గీత జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, గణాంక అధికారి విజయలక్ష్మి హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు చంద్రశేఖర్, ఎస్ శ్రీనివాస్, రామేశ్వరి ,పద్మజ,సురేఖ,.హెల్త్ సూపర్వైజర్లు బజిలీస్ అమ్మ ఏఎన్ఎంలు ,హెల్త్ అసిస్టెంట్లు ,ఆశలు , దుర్గాబాయి దేశ్ముఖ్ మరియు రీచ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమాలకుఉపాధ్యాయులు సిద్ధంకండి

**- పి అర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి.**



నారాయణపేట, జూలై 11( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం వెంటనే 50 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సిని అన్ని పెండింగ్ డి ఏ లు ప్రకటించాలని పిఆర్సి ని అమలు చేయకపోతే ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధం కావాలని నారాయణపేట ఈఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నారాయణపేట పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు ఎం రఘువీర్, మండల ప్రధాన కార్యదర్శి ఎం జనార్దన్ ల ఆధ్వర్యంలో నారాయణపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు కోటకొండ, కొల్లంపల్లి, జాజాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తిరుమలపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు కోటకొండ,అమ్మి రెడ్డి పల్లి,కొల్లంపల్లి,జాజపూర్ తదితర పాఠశాలలో పి ఆర్టియు టీఎస్ 2026- 2027 విద్యా సంవత్సర సభ్యత్వ నమోదు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులువై.జనార్దన్ రెడ్డి నెలరోజుల్లోగా ప్రభుత్వము పిఆర్సి నివేదికను తెప్పించుకొని పీఅర్సిని అమలు చేయకపోతే ఉపాధ్యాయ లోకము ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కేవలం జీతభత్యాల మీద ఆధారపడి నిరంతరం ప్రభుత్వ పాఠశాలను పరిరక్షిస్తున్న ఉపాధ్యాయులు అసహనమునకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వము వారి అసహనాన్నిపరీక్ష చేయకుండా తీవ్రమైన ఉద్యమరూపం దాల్చకముందే ప్రకటించాలని అన్నారు. హెల్త్ కార్డుల విషయంలో ఉపాధ్యాయులు ఎలాంటి అపోహలకు వెళ్లకుండా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రస్తుతం నాణ్యమైన వైద్యం అందేలా చర్య తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్లోని ఉపాధ్యాయులకు టెట్ను ఆన్లైన్లో కాకుండా ఆఫ్లైన్లో నిర్వహించి క్వాలిఫై మార్కులను తగ్గించాలని కోరారు. మరీ ముఖ్యంగా సర్వీసు రూల్స్ రూపొందించి మండల విద్యాశాఖ అధికారులు, జూనియర్ లెక్చరర్లు తదితర ప్రమోషన్లను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై నారాయణరెడ్డి, కే శ్రీనివాస్,జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సునీత, భారతి,శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు, పవన్,నవీన్,వినయ్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం నారాయణ, తిరుపతి రెడ్డి,శివకుమార్, వెంకట చారి, మధుసూదన్,శిరీష,నిర్మల, విజయమ్మ బాలకృష్ణప్ప, స్నేహలత,పరిమళ తిమ్మప్ప, భాస్కర్,రజిని,రాములు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 11,(విజన్ ఆంధ్ర ) : కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర అబ్కారీ మద్య నిషేధ, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, అబ్కారీ మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు చాణక్య, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# అమ్మకు బోనం... ఊరంతా సంబరం

## గోల్కొండతో ప్రారంభం, లాల్దర్వాజతో ముగింపు..

## లక్షలాది భక్తుల రాక, కోట్లతో ప్రభుత్వ ఏర్పాట్లు...

## 16 నుండి హైదరాబాద్‌లో నెల రోజుల బోనాల జాతర



ఉజ్జయిని మహంకాళి అమ్మవారు...



లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారు...

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 12 (విజన్ ఆంధ్ర):

*తెలంగాణ గడ్డపై భక్తి పారవశ్యం మొదలవుతుంది. రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా, ప్రజల ఆరాధ్య దైవమైన అమ్మవారికి కృతజ్ఞతలు తెలుపుకునే బోనాల పండుగకు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల జూలై 16 బుధవారం నుండి నగరంలో బోనాల సంబరాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఆషాడ మాసం చివరి ఆదివారం నుండి మొదలై శ్రావణ మాసం చివరి ఆదివారం వరకు సుమారు నెల రోజుల పాటు నగరంలోని ప్రతి గల్లీ, ప్రతి బస్తీ అమ్మ నామస్మరణతో మారుమోగనుంది. రాష్ట్ర ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత ఈ ఉత్సవాలకు వచ్చిన ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. అందుకే ఈసారి పండుగను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.*

**బోనాల జాతరకు శుభారంభం..**

చారిత్రాత్మక గోల్కొండ కోటలోని జగదాంబిక ఆలయం నుండి జరుగుతుంది. జూలై 16వ తేదీన తొలి బోనం సమర్పణ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు బోనం సమర్పిస్తారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా బోనాలకు అధికారికంగా తెర లేస్తుంది. గోల్కొండ తర్వాత బోనాల జోరు క్రమంగా నగరమంతా విస్తరిస్తుంది. ప్రతి ఆదివారం ఒక ప్రధాన ఆలయంలో



గోల్కొండ లోని జగదాంబిక అమ్మవారు...



కుటుంబ సమేతంగా బోనం తీసుకెళ్తున్న యువతీ... ఫైల్ ఫోటో

బోనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. జూలై 20వ తేదీన సికింద్రాబాద్ లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాలు జరుగుతాయి. ఇక్కడికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. చివరగా జూలై 27వ తేదీన పాతబస్తీలోని లాల్దర్వాజ సింహవాహిని ఆలయంలో జరిగే బోనాలతో ఈ ఏడాది బోనాల జాతరకు ముగింపు పలుకుతారు. ఈ రోజు రాత్రి జరిగే రంగం ఉత్సవం అత్యంత కీలకం. అమ్మవారు రంగం ద్వారా భక్తులకు రాబోయే ఏడాది గురించి సూచనలు ఇస్తుందని భక్తుల నమ్మకం. అందుకే ఈ ఒక్క రోజు కోసం దేశంలోని నలుమూలల నుండి భక్తులు హైదరాబాద్ కు వస్తుంటారు.

**బోనాలంటే మాటల్లో చెప్పలేని భక్తి, అనుబంధం...**

ఇది ప్రధానంగా ఆడపడుచుల పండుగ. పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు కొత్త కుండలో అన్నం వండి, దానికి పాలు, బెల్లం కలుపుతారు. ఆ కుండను వేపాకులు, పసుపు, కుంకుమతో అందంగా అలంకరిస్తారు. దానిపై దీపం పెట్టి తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవారి ఆలయానికి బారులు తీరతారు. ఊరిలో కరువు రాకుండా, అంటువ్యాధులు రాకుండా, అందరినీ చల్లగా చూడమని అమ్మను ప్రార్థిస్తారు. ఈ వేడుకలో పోతురాజులు, శివసత్తుల పాత్ర ప్రత్యేకం. ఒంటినిండా వేపాకులు కట్టుకుని, చేతిలో కత్తి, నాలుకకు ఇనుప కడ్డీతో వారు చేసే వీరంగం చూడడానికి వేలాది మంది తరలి వస్తారు. భక్తులు వారిపై నీళ్లు చల్లి మొక్కులు తీర్చుకుంటారు. రాత్రి పొద్దుపోయే వరకు ఆలయాల చుట్టూ ఈ సందడి కొనసాగుతుంది.

**లక్షల భక్తులచే మహా జాతర...ఏర్పాట్లు**



ఇన్ని లక్షల మంది భక్తులు వచ్చే ఈ మహా జాతరను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. GHMC ఆధ్వర్యంలో ఆలయాలు, ఊరేగింపు మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, పరిశుభ్రత పనులు దాదాపు పూర్తయ్యాయి. ఐదు వేలకు పైగా పారిశుధ్య కార్మికులను ప్రత్యేకంగా నియమించారు. భక్తులకు తాగునీటి కోసం 200 వాటర్ ట్యాంకులు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేసే ఏర్పాట్లు చేశారు. ప్రతి





పోతురాజు...

ప్రధాన ఆలయం వద్ద 108 అంబులెన్స్ లు, ప్రథమ చికిత్స కేంద్రాలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. విద్యుత్ శాఖ ఆలయాలకు, ప్రధాన రోడ్లకు రంగురంగుల లైటింగ్ తో అలంకరించింది. రవాణా సౌకర్యం కోసం టీఎస్ఆర్టీసీ 500కు పైగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మెట్రో రైలు సేవలను కూడా రాత్రి 12 గంటల వరకు పొడిగించారు. తద్వారా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**భద్రత విషయంలో పోలీసు శాఖ ఎలాంటి రాజీ పడడం లేదు.**

బోనాల రోజుల్లో నగరంలో సుమారు 15 వేల మంది పోలీసు సిబ్బందిని విధుల్లో నియమిస్తూ ఆలయాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉంటుంది. అదనంగా డ్రోన్ల ద్వారా కూడా నిఘా ఉంచుతున్నారు. మహిళా భక్తుల రక్షణ కోసం ప్రత్యేక మహిళా పోలీసు బృందాలు గస్తీ తిరుగుతాయి. ఆలయాల చుట్టుపక్కల రోడ్లలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనాల పార్కింగ్ కు ప్రత్యేక ప్రదేశాలను కేటాయించారు. భక్తులు వీలైనంత వరకు ప్రభుత్వ బస్సులు, మెట్రోను ఉపయోగించాలని పోలీసు కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**బోనాల ప్రభావం నగర వ్యాపారంపై కూడా స్పష్టంగా కనిపిస్తోంది.**

పండుగ దగ్గర పడేసరికి చార్మినార్, జనరల్ బజార్, సుల్తాన్ బజార్, కోఠి ప్రాంతాల్లో వ్యాపారం కళకళలాడుతోంది. పూల వ్యాపారులు, కుమ్మరులు, చీరల వ్యాపారులు, బంగారు ఆభరణాల దుకాణాల్లో కస్టమర్ల రద్దీ పెరిగింది. డప్పు కళాకారులు, పూజ సామాగ్రి అమ్మే వారికి కూడా ఈ సీజన్ లో మంచి ఆదాయం వస్తుంది. బోనాలు కేవలం ఒక మతపరమైన ఆచారం మాత్రమే కాదు, ఇది తెలంగాణ ప్రజల జీవన విధానం. కరువు కాలంలో ప్రజలు అమ్మను వేడుకుని బోనం సమర్పించడం మొదలుపెట్టారు. నేడు కాలం మారినా ఆ భక్తి భావం మాత్రం అలాగే ఉంది. అందుకే ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు అమ్మకు బోనం సమర్పించి, రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటారు.



**బోనాలంటే యువతకు సెలబ్రేషన్**

ఒకప్పుడు ఇంట్లో అమ్మలు వండే బోనాన్ని గుడికి తీసుకెళ్లడమే బోనాలు అనుకునేవారు. కానీ ఇప్పుడు యువతీ యువకులు బోనాలను ఒక ఫ్యాషన్ ఈవెంట్ లాగా మార్చారు. లాల్దర్వాజ, ఉజ్జయిని గుళ్ల చుట్టూ యువత సంప్రదాయ చీరలు, లంగా ఓణీలు, కుర్తా పైజామాల్లో కనిపిస్తారు. తలపై బోనం పెట్టుకున్న అమ్మాయిలతో సెల్ఫీలు, రీల్స్, ఇన్‌స్టా స్టోరీల హడావిడి నడుస్తుంది. డప్పు చప్పుళ్లకు స్టెప్స్ వేసే యువకులు, పోతురాజులతో ఫోటోలు దిగే కుర్రాళ్లు, ఫుడ్ స్టాల్స్ దగ్గర క్యూ కట్టే యువత బోనాలకు ప్రత్యేక శోభ తెస్తున్నారు. యువతకు బోనాలంటే భక్తి ఉండనే ఉంటుంది. బోనాల పండుగ వస్తే రాత్రి 10 దాటినా యువత గుంపులు గుంపులుగా రోడ్లపై కనిపిస్తారు. డీజే లు, డప్పు బీట్స్ కు యువత డ్యాన్స్ చేయడం ఇప్పుడు సాధారణం అయిపోయింది.

**బోనాలు కేవలం పూజ కాదు. ఇది తెలంగాణ ఆత్మ...**

కరువులో మొదలైన ఈ పండుగ నేడు భక్తిని, సంస్కృతిని, యువత ఉత్సాహాన్ని కలిపే వేదికగా మారింది. జూలై 16 నుండి ప్రారంభమయ్యే బోనాలను భక్తితో పూజించడానికి, సందడిగా ఎంజాయ్ చేయడానికి హైదరాబాద్ యువత,ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అమ్మ కరుణతో అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ నగరం మొత్తం బోనాల రంగులో మునిగిపోనుంది.

## వందల కోట్ల విలువైన సర్కార్ భూమిపై 'రియల్' మాఫియా కన్ను..!!

- అధికారుల అండతో అక్రమ లేఅవుట్..?
- మామూళ్ల మత్తులో జోగుతున్న యంత్రాంగం..?
- 'హైడ్రా' ను సహితం లెక్కచేయని అధికారులు..?
- అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?
- అనుమతులు లేవు.. నిబంధనలు లేవు.. కానీ ప్లాట్లు రెడీ!
- అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొంటే నిలువునా మునగడమే.. జాగ్రత్త..!!



సంగారెడ్డి బ్యూరో, జూలై 11 (విజన్ ఆంధ్ర ) :

*ప్రభుత్వ భూమిని లక్ష్యంగా చేసుకుని అక్రమ వెంచర్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 158/ఎ.. లో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు కొందరు పక్కా ప్రణాళికతో వెంచర్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.*

స్థానికుల కథనం ప్రకారం, ఎలాంటి అధికారిక లేఅవుట్ అనుమతులు లేకుండానే భూమిని చదును చేయడం, అంతర్గత రహదారులు వేయడం, కాంపౌండ్ వాల్ నిర్మించడం, ప్లాట్ల కోసం గుంతలు తవ్వడం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

**అధికారుల మౌనం అనుమానాలకు తావు..**

ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ఆస్తిగా మార్చే ప్రయత్నాలు బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో ఇంత పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నా రెవెన్యూ, మున్సిపల్, టీజీఐఐసీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా? లేక ఎవరి ఒత్తిళ్లకైనా తలొగ్గారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**వందల కోట్ల ప్రభుత్వ ఆస్తి ప్రమాదంలో..!!**

ప్రస్తుతం రియల్ ఎస్టేట్ విలువలు పెరిగిన నేపథ్యంలో ఈ ప్రభుత్వ భూమి మార్కెట్ విలువ వందల కోట్ల రూపాయలకు చేరే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. అలాంటి విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ భూమిని యథాతథ స్థితికి తీసుకువచ్చి ప్రజల ఆస్తిని పరిరక్షించాలని కోరుతున్నారు.

## రోస్టర్ విధానం రద్దు చేసే వరకు ప్రభుత్వ నోటిఫికేషన్లు నిలిపి వేయాలి

### - భీమ్ మిషన్ ఐడియాలజీ ( బి.ఎం.ఐ ) డిమాండ్

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 11 ( విజన్ ఆంధ్ర ) :

లిఆశాస్త్రీయమైన రోస్టర్ విధానం రద్దు చేసే వరకు ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ, విద్య, ప్రమోషన్ల నోటిఫికేషన్లు వెంటనే నిలిపి వేయాలని భీమ్ మిషన్ ఐడియాలజీ ( బి ఎం ఐ ) రాష్ట్ర అధ్యక్షులు దామల్ల సర్వయ్య డిమాండ్ చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కాన్ఫరెన్స్ హాల్ లో భీమ్ మిషన్ ఐడియాలజీ ( బి ఎం ఐ ) హనుమకొండ జిల్లా కన్వీనర్ దండు మోహన్ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ, రోస్టర్ విధానం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాలలు చేసిన కృషికి కృతజ్ఞత మరిచి పోయి, రోస్టర్ విధానంతో తడిగుడ్డతో మాలల గొంతు కోస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీనీ భూ స్థాపితం చేయాలని కంకణం కట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో చేశారని మండిపడ్డారు. రిటైర్డ్ సీనియర్ ఇంజనీర్ తంబళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ..ఆర్టికల్ 341(2) ప్రకారం షెడ్యూల్డ్ కులాలను చేర్పులు మార్పులు చేసే అధికారం పార్లమెంట్ చట్టం ద్వార మాత్రమే అధికారం ఉంటుందన్నారు. రాష్ట్రాలకు ఎలాంటి అధికారం లేదని స్పష్టం చేశారు. రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ రోస్టర్ పేరుతో మాలలకు అన్యాయం చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవసరమైతే..న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టు కంకణాల సంతోష్ మాట్లాడుతూ..భిక్షమెత్తుకుంటే హక్కులు పొందలేదని, పోరాడి హక్కులు సాధించుకోవాలన్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని అవసరమైతే మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు"ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ డిప్యూటి సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ, కునమల్ల అనురాధ వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ( డి ఏ ఓ ), ప్రొఫెసర్ వై .వెంకయ్య డిపార్ట్మెంట్ ఆఫ్ జూయలాజీ హెడ్ కేయూ , కొత్త రవి హన్మకొండ బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ. రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతీ, డాక్టర్ శేషగిరి, రిటైర్డ్ ఎస్ఈ ముడిదెల శంకర్, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహా పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బండి అశోక్, మాలమహా నాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబూరావు,మాల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్,మాల సంఘాల జేఏసీ కన్వీనర్ పోనుగంటి లక్ష్మీనారాయణ, సురాశి విక్రమ్, జిల్లా నాయకులు అంకేశ్వారపు రామచందర్, పనికల శ్రీనివాస్, దండ్రి సదానందం, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థుల సన్మానం



మాసాబ్ ట్యాంక్/ హైదరాబాద్ : శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు అనగా 11.7.26 శనివారం ఉదయం మాసాబ్ ట్యాంక్ లోని డా.ఖ ఎ రమణా చారి క్యాంప్ కార్యాలయంలో యువ కళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీ నారాయణ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో అత్యుత్తమమైన మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.ఖ.వ రమణా చారి ఘనంగా సత్కరించారు.ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో నుండి 10 మందిని ఎంపిక చేసి వారికి 1000 రూపాయల నగదు,నోట్ బుక్స్,మెరిట్ సర్టిఫికెట్,వ్యక్తిత్వ వికాస పుస్తకాన్ని అందించారు.వారు మాట్లాడుతూ పేదరికాన్ని అనుభవిస్తున్న వారిలో బాగా చదవాలనే పట్టుదల ఉంటుందని,ఉన్నంతంగా బ్రతకాలంటే చదువు వల్లనే సాధ్యమవుతుందని ,సహనం, సామరధ్యం, సహకారం, శక్తి,సంస్కారం ఇవన్నీ ఉంటేనే మనిషి జీవితంలో రాణించగలుగు తాడాని అన్నారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన ప్రముఖ పాత్రికేయులు గుండు వల్లీశ్వర్ మాట్లాడుతూ సంస్థ చేసే మంచి కార్యక్రమాలను కొనియాడారు.మరో విశిష్ట అతిధి అయ్యగారి విజయ్ రవి (ఢిల్లీ) ఈ నాడు ప్రపంచం లో పోటీ ఎంత వేగంగా ఉందో ,వారు చదువుకునే రోజుల్లో ఎంత కష్ట పడవలసి వచ్చిందో తెలుపుతూ సంస్థ అధ్యక్షురాలు ఒక మంచి కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు. పురస్కార గ్రహీతలు -ు ఎ లక్ష్మీ,ణ సాయి ప్రసాద్, కాచిగూడ, యోగేష్ విద్యానగర్,వరలక్ష్మి సీతా ఫలమండి, ప్రత్యూష,సంధ్యా ఫలక్నుమ,పద్మశ్రీ అమీర్పేట్, లోకేష్, కీర్తన అంబర్ పెట్ ప్రభుత్వ పాఠశాల నుండి ఎంపిక చేయబడినారు. ఈ కార్యక్రమంలో వేణు గీతిక,కృష్ణ కందాల,శివాజీ,సునీత తదితరులు పాల్గొన్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.